తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 06 ఫిబ్రవరి 2025 | పేజీలు-20

## కార్మికుల కడుపు కొట్టి, కార్పొరేట్ గద్దలకు దోచిపెడుతున్న కేంద్ర బడ్జెట్




# సిమెంట్ లారీ బోల్తా



**వికారాబాద్**

బుగ్గ సమీపంలో సిమెంట్ లారీ అదుపు తప్పి బోల్తా పడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తాండూరు నుంచి సిమెంట్, బండ్లరాళ్ల లోడ్‌తో వచ్చే వాహనాలు అనంతగిరి ఘాట్ రోడ్డు ఎక్కెపరిస్థితి లేకపోవడంతో బుగ్గ రోడ్డు మార్గంలో వికారాబాద్ చేరుకుని ఇక్కడి నుంచి వెళుతాయి. సోమవారం రాత్రి సైతం ఓ సిమెంట్ లారీ అటుగా వస్తు అదుపు తప్పి బోల్తాపడింది. దీంతో ఆ దారి గుండా వచ్చే వాహనాలు నిలిచిపోయి కొంత ఇబ్బంది ఏర్పడింది.



## ఈ సారైనా అవకాశం దక్కేనా?

- ఏళ్లుగా పార్టీ కోసం నిరంతరంగా కృషి
- కార్యకర్తలను కాపాడుకుంటూ వస్తున్న రవీందర్ యాదవ్
- పదేళ్లుగా ఎమ్మెల్యే తో ఇబ్బందులు పడినా పార్టీ గెలుపుకు ఎనలేని కృషి

## అక్రమ నిర్మాణాల్లో కాసుల పంట



3

- నాగిశెట్టిపల్లి లో యదేచ్ఛగా అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణం
- నిర్మాణం పూర్తయినా నోటీసులు జారీ చేయని కార్యదర్శి
- నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవు
- ఎనిమిది రోజులు సెలవు పెట్టాను.. ఆలోపు నిర్మాణం పూర్తయింది
- జిల్లా అధికారులు ఆదేశాలిస్తే గెస్ట్ హౌస్ పై చర్యలు
- నాగిశెట్టి పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలో ట్రాఫిక్ సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ ముందు వాహనాల తనిఖీని నిర్వహించారు. వాహన తనిఖీల్లో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపిన 12 వాహనాలను ...



# ఈ నెల 8 - 12 వ తేదీ వరకు నల్లగొండ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు




**జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలి**

**ఆలయ పరిసరాలను ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలి**

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జగిత్యాల :** ఈ నెల 8 నుండి 12 వ తేదీ వరకు వరకు నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా లోని కోడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలు, ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల(జాతర) జరుగనున్న నేపథ్యంలో ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని, క్రింది స్థాయి ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉండటానికి దేవాలయం తరపున చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని సూచించారు. సుమారుగా 10 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని విద్యుత్ అధికారులను ఆయన ఆదేశించారు. గుట్టపైన తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయించాలని, ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎం.పి.డి.ఓ. ను ఆదేశించారు. మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు. అలాగే భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు ఆర్. టి. సి. బస్సులను కచ్చితంగా ట్రిప్స్ వేయాలని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాల (జాతర) ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేయుటకు షిఫ్ట్ ల వారీగా అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. పార్కింగ్ స్థలంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కొండ చివరి ప్రాంతం అయినందున భక్తులు ప్రమాదకరమైన ప్రదేశాలలో ఫోటోలు తీసుకునే సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రమాద సూచికల బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించాలని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు అర్చన చేసి కలెక్టర్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, ఇంచార్జీ డి.పి.వో.మదన్ మోహన్, నల్లగొండ గుట్ట ఆలయ ఈ.ఓ.వెంకన్న, ఎమ్మార్వో, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలను మోసం చేయడానికే రేవంత్ రెడ్డి కుట్ర



**నర్సంపేట :** బిసిల రిజర్వేషన్ అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించాడు.బుధవారం ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశాడు.ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ధికారంలోకి రాగానే బలహీన వర్గాలకు రిజర్వేషన్లు పెంచి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత కల్పిస్తానని, కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్ సభ పెట్టి బీసీల ఓట్లు దండుకున్న ముఖ్యమంత్రి నయామోసానికి తెరలేపుతున్నాడని విమర్శించాడు.అసెంబ్లీ సాక్షిగా చట్టబద్ధం చేయలేమని చేతులెత్తేసి ముఖ్యమంత్రి బీసీలకు 42 శాతం ఇస్తామని,ఇతర పార్టీలు కూడా ఇవ్వాలని మరో మోసానికి కాంగ్రెస్ పార్టీ పూనుకుంటున్నదని అన్నాడు.100 సంవత్సరాల చరిత్ర ఉందని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకూ స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం ప్రజలకు అవకాశం ఇవ్వలేదని తెలిపాడు. ఎన్నికల్లో సీట్ల కోసమే బిసి రిజర్వేషన్ కాకుండా రిజర్వేషన్ చట్టబద్ధత కలిపిస్తే అన్ని విధాలా బాగుంటుందన్నాడు.ఇప్పటివరకు ప్రభుత్వం ప్రకటించిన పథకాలు, అమలు చేయకుండా, ప్రజల్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా మోసం చేసిందో బిసి రిజర్వేషన్ కూడా మోసంగా మిగిలిపోతుందన్నాడు. అసెంబ్లీ వేదికగానే కాంగ్రెస్ పార్టీ తప్పుడు లెక్కలతో వాళ్ల బండారం బహిర్గతమైందని అన్నాడు.కెసిఆర్ సారథ్యంలో కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో ఉన్న నిబద్ధత కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణ సర్వేలో లేదనేది స్పష్టంగా అర్థమవుతుందన్నాడు.ఇది స్వయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్న విషయమని తెలిపాడు.అందరికీ రేషన్ కార్డులని.జాబితా అంతా తప్పులతడుకలతో కూడుకున్నాదని అన్నాడు.నా ప్రమేయం లేకుండా నా పేరు కూడా అందులో ఎక్కించి నీచ రాజకీయాలకు పాల్పడ్డ దౌర్భాగ స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నాడు.కుల గణన సర్వేలో 55వ నెంబర్ కాలంలో మీకు రేషన్ కార్డు ఉందా లేదా అని ప్రశ్న ఉంటే దానికి నేను లేదని టిక్ చేస్తే జాబితాలో నా పేరు వచ్చిందన్నాడు.దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వ సర్వే ఎంత తప్పులతడుకాగా, లోప భూయిష్టంగా జరిగిందనన్న విషయం ప్రజలకు అర్థం అయిందాన్నాడు.రేషన్ కార్డుల పంపకం అనేది అబద్ధం, బూటకమని ప్రజలను మోసం చేసే ప్రక్రియ అన్నాడు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, జడ్పిటిసి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం యుద్ధం రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్బంగా వారి విగ్రహానికి పులా మాలవేసి ఘన నివాళులర్పించినారు



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 5(ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి తండ్రి కి.శే ,గడ్డం యుద్ధం రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్బంగా వారి విగ్రహానికి పులా మాలవేసి ఘన నివాళులర్పించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్రెడ్డి ,కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనాల సంజీవరెడ్డి ,కోలన్ రాజశేఖర్ రెడ్డి ,కోలన్ వీరేందర్ రెడ్డి ,కోలన్ జీవన్ రెడ్డి ,సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన

-నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 5(ప్రజా జ్యోతి)

శాసనసభలో బిఆర్ఎస్ పార్టీ విప్ గా నియమితులైన కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కొంపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , మాజీ కార్పొరేటర్ రజిత రవికాంత్,దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నాచారం సునీత మురళీ యాదవ్ , నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి , నాయకులు, తదితరులు

## కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

కూకట్ పల్లి, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి) :

ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాడుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీ లో మహిళ కార్మికురాలు గత కొన్ని సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తుంది శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీ లో పాత మేనేజ్ మెంట్ వెళ్లిపోవడంతో కొత్త మేనేజ్ మెంట్ రావడంతో కంపెనీలో పని చేస్తున్న మహిళా కార్మికురాలకు రావాల్సిన గత 2023, సంవత్సరం డిసెంబర్ నెల వేతనం రావాల్సి ఉండగా ఏదో రకంగా మభ్యపెడుతూ ఇబ్బందులకు గురి చేస్తూ మహిళ కార్మికురాలను బయటకు పంపించేవారు. మహిళ కార్మికరాలకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి మహిళ కార్మికురాలికి జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, 'శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీ దగ్గరికి వెళ్లి మేనేజ్ మెంట్ తో మాట్లాడి మహిళ కార్మికురాలికి



రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, మహిళ కార్మికురాలకి గత 2023, సంవత్సరం డిసెంబర్ నెల వేతనం ఇప్పించడం జరిగింది. మహిళ కార్మికురాలు మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి నా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాల్లో కాసుల పంట








-నాగిశెట్టిపల్లి లో యదేచ్ఛగా అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణం

-నిర్మాణం పూర్తయినా నోటీసులు జారీ చేయని కార్యదర్శి

-నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవు

-ఎనిమిది రోజులు సెలవు పెట్టాను.. ఆలోపు నిర్మాణం పూర్తయింది

-జిల్లా అధికారులు ఆదేశాలిస్తే గెస్ట్ హౌస్ పై చర్యలు

-నాగిశెట్టి పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి

శామీర్ పేట్, ఫిబ్రవరి 05,(ప్రజాజ్యోతి)

అనుమతిలేని నిర్మాణాలు మండలంలో నిత్యకృత్యమయ్యాయి. వ్యవసాయ క్షేత్రాలలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతూ వాటికి పాటించాల్సిన నిబంధనలను తుంగలో తొక్కి బేకాతరు చేస్తున్నారు.. గ్రామ/మండల స్థాయిలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారా....? లేక ఒత్తిడిలో పనిచేస్తున్నారా...? తెలియని పరిస్థితి దాపురించింది. విషయానికొస్తే మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం నాగిశెట్టిపల్లిలోని సర్వే నంబర్ 4/c/n/n/1/2లో ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణం చేపట్టారు. మూడు నెలలుగా అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణ పనులు పూర్తి చేసుకొని యదేచ్ఛగా ప్రారంభించారు. నిబంధనల ప్రకారం వ్యవసాయ భూమిని నాలా కన్వెన్షన్ చేసుకుని, గ్రామపంచాయతీ నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ను పొందిన తదుపరి నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. కానీ అవేవి తనకు పట్టనట్లు నిర్మాణదారులు యదేచ్ఛగా గెస్ట్ హౌస్ నిర్మాణం చేపట్టి ప్రారంభించారు. మూడు నెలలుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరించినట్లు పలు ఆరోపణలు వచ్చాయి. అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని ఆదేశిస్తూ తూ తూ మంత్రంగా నోటీసులు జారీ చేసి పనులు నిలిపివేయాల్సిన గ్రామ స్థాయి అధికారి అదేమీ చేయకపోవడంతో పనులు పూర్తయ్యాయి. క్షేత్ర స్థాయిలో బాధ్యత వహించాల్సిన సదరు అధికారి చూసి చూడనట్లు వ్యవహరిస్తూ, ఉన్నతాధికారుల దృష్టికి ఈ వ్యవహారం తీసుకెళ్లకపోవడం గమనార్హం. పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యపు ధోరణితో నిబంధనలు పాటించకున్నప్పటికి అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణ పనులు పూర్తిచేసుకున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అనుమతులు లేకుండా చేపట్టిన అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణంపై, నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శి పై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి వివరణ ఇట్టి విషయంపై నాగిశెట్టి పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా.... మూడు నెలలుగా వ్యవసాయ క్షేత్రంలో అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణ పనులు జరుగుతున్న మాట వాస్తవమేనన్నారు. నిర్మాణ పనులను నిలిపివేయాల్సిందిగా గతంలో హెచ్చరిక జారీ చేసినా సంబంధిత నిర్మాణదారుడు పనులు నిలిపివేయలేదని తెలిపారు. నిర్మాణ సమయంలో 8రోజులు సెలవు పెట్టానని ఆలోపు నిర్మాణం పూర్తి దశకు చేరుకుందన్నారు.అక్రమ నిర్మాణదారునికి బుధవారం మొదటి నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లా అధికారులు ఆదేశాలిస్తే గెస్ట్ హౌస్ పై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక బడ్జెట్ కు, కార్మిక వ్యతిరేక యాజమాన్యల అనుకూల 4 కొడ్లఅమలుకు నిరసనగా జీడిమెట్ల పారిశ్రామికవాడలో

**-కార్మిక సంఘాల నిరసన ప్రదర్శనలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్.డీ యూసుఫ్**

**-మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్**

**-కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక**

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 5(ప్రజా జ్యోతి)**




కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఐ. డీ. ఏ. జీడిమెట్ల పారిశ్రామికవాడలో కార్మిక సంఘాలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అనంతరం జరిగిన సభకు ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా నాయకులు ఇ. ఉమా మహేష్,ఐ ఎన్.టి.యూ.సి. రాష్ట్ర అధ్యక్షులు గుంజా శ్రీనివాస్,సి ఐ టీ యూజిల్లా నాయకులు కె. లక్ష్మణ్ అధ్యక్షత వహించారు.ఈ ప్రదర్శనలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్. డీ. యూసుఫ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కార్మిక సంక్షేమానికి ఏలాంటి కేటాయింపులు చేయలేదు. తెలంగాణ రాష్ట్రానికి కూడా ఎలాంటి కేటాయింపులు లేవు. ఇది కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక బడ్జెట్. ఈ బడ్జెట్ లో కార్పొరేట్ కంపెనీ ల ప్రయోజనాలకు పెద్ద పీట వేశారు. అంతే కాకుండా కార్మికవర్గం గత వంద సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పూర్తిగా రద్దు చేసి కార్మికులకు వ్యతిరేకం గా యాజమాన్యలకు అనుకూలంగా 4 కోడ్ లను తెచ్చి ఏప్రిల్ 1వ తేది నుండి అమలు చేస్తామని ప్రకటించడం కార్మిక వర్గాన్ని తీవ్రంగా అణిచివేయడమేనని అన్నారు. కోడ్లు అమలైతే భవిష్యతులో పర్మనెంట్ ఉద్యోగాలు ఉండవని, వాటి స్థానంలో కాలపరిమితితో కూడిన ఉద్యోగాలు వుంటాయని, యాజమాన్యం ఉద్యోగ కాలం నిర్ణయిస్తుందని ఇది అత్యంత ప్రమాదకరమైన దోపిడీ అని, కార్మికులు యాజమాన్యాల ముందు బానిసలుగా ఉడాల్సివస్తుందని తెలిపారు. యాజమాన్యాలు వారానికి 72గంటలు పని చేయాలిని ఒకరు అంటే లేదు 90గంటలు పని చేయాలని మరొకరు అంటున్నారని, కొడ్ల ప్రకారం చట్టభద్ధ సమ్మె చేయటానికి అవకాశం లేదని, సంక్షేమ పధకాలకు గ్యారెంటీ లేదని అన్నారు. కొడ్ల లో కార్మిక అనుకూల అంశాలు ఏవీ లేవని, గతంలో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను పునరుద్దరించి కొడ్లను రద్దు చేసేవరకు పోరాటం చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. ఐఐ.ఎన్.టి. యు.సి. రాష్ట్ర నాయకులు కూత్బుల్లాపూర్ మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతు కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. బడ్జెట్ లో తెలంగాణకు తీవ్రంగా అన్యాయం జరిగిందని తెలంగాణ కు కేటాయింపులు చేయాలని డిమాండ్ చేసారు. కొడ్ల అమలు ను ఆపివేయాలని, ఇప్పుడున్న కార్మిక చట్టాలను అమలు చేయాలని లేకుంటే అన్ని కార్మిక సంఘలతో కలిసి తీవ్రస్థాయిలో పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సి. ఐ. టి. యు. జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొట్ కంపెనీ ల ప్రభుత్వం గా పని చేస్తుందని కార్మిక కర్షక వ్యతిరేకం గా విధానాలను నిర్ణయిస్తుందని, రైతు వ్యతిరేక చట్టాలను కొత్త రూపంలో తేవటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస్ వందనసుమర్పణ చేసారు. ఈ కార్యక్రమం లో ఐ. ఎన్. టి. యు. సి. నాయకులు జి. ఐలయ్య గౌడ్ ఏఐటీయూసీ నాయకులు ఎమ్. నర్సింహా రేడ్డి,బక్కరి మల్లేష్, మహేందర్, కనకయ్య, సి.ఐ.టి.యు నాయకులు అంజయ్య, దేవదానం పాల్గొన్నారు.

# కార్మికుల కడుపు కొట్టి, కార్పొరేట్ గద్దలకు దోచిపెడుతున్న కేంద్ర బడ్జెట్

**-సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

**బాలానగర్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి) :**




కూకట్ పల్లి నియోజవర్గం లోని బాలానగర్ పిహెచ్ సి పరిధిలో ఆశల, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ కూకట్ పల్లి లోని వై జంక్షన్ లో ర్యాలీ నిర్వహించి నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వ బడ్జెన్ బడా కార్పొరేట్ వాళ్ళ ను కాపాడుకోవడం కోసం పెట్టిన బడ్జెట్ అని అన్నారు. బడ్జెట్ లో స్కిం వర్కర్స్ ల ప్రస్తావన లేకపోవడం బాధాకరం అని అన్నారు. కరోన మహమ్మారి సమయంలో ఆశలు వారి ప్రాణాలను పణంగా పెట్టి కరోన రోగులను కంటికి రెప్పలా చూసుకున్నారు. ఎంతో మంది ఆశలు దేశ వ్యాప్తంగా కరోన తో మరణించారు. అలాంటి ఆశలకు కనీస వేతనాలు అమలు చెయ్యలేక పోవడం కేంద్ర ప్రభుత్వ వక్ర బుద్ధి కనబడుతోంది అని ఆవేదన వ్యక్తంచేశారు. దేశం అభివృద్ధి చెందాలంటే విద్య, వైద్యం అభివృద్ధి చెందాలి కానీ దేశంలో విద్యా, వైద్యం లు వ్యాపార సరుకులు గా ఉన్నాయి. ఇలాంటి సమయంలో బడ్జెన్ లో విద్య, వైద్యం కీ బడ్జెన్ చాలా తక్కువగా కేటాయించడం అంటేనే కార్పొరేట్ విద్య, వైద్యం లను బలోపేతం చెయ్యడమే గా అని ప్రశ్నించారు. బీజేపీ పాలిత రాష్టాలకు దాని అనుబంధ కూటమి ప్రభుత్వాలకు ఎక్కువ బడ్జెట్ లు కేటాయించడం,ప్రతి పక్ష ప్రభుత్వ రాష్ట్ర లకు బడ్జెన్ లో మొండి చెయ్యి చూపించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. మీరు దేశానికి ప్రధానివా లేక బీజేపీ పాలిత రాష్ట్రాలకు ప్రధానివా అని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశలకు, అంగన్వాడీ టీచర్స్ లకు కనీస వేతనాలు అమలు అయ్యలే బడ్జెన్ కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం. శంకర్, అనిత, సబియా,సంతోష్ భాయ్,రేణుక, భాగ్యలక్ష్మి, దీప్తి, మంజుల, కరుణ,రవళి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# డూపాంట్ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో మరుగుదొడ్లు ప్రారంభం




**ముషీరాబాద్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి) :**

సేఫ్ వాటర్ నెట్‌వర్క్ ఇండియా, డుపాంట్ సీఎస్ఆర్ బృందం ఆధ్వర్యంలో నగరంలోని రెండు పాఠశాలల్లో టాయిలెట్ సౌకర్యాలను ప్రారంభించినట్లు సేఫ్ వాటర్ నెట్‌వర్క్ ఇండియా ప్రోగ్రామ్స్ పార్టనర్‌షిప్స్ వైస్ ప్రెసిడెంట్ పూనమ్ సేవక్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ బోవెన్‌పల్లిలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు తిరుమలనగర్‌లోని ప్రభుత్వ హైస్కూళ్లలో మడ్‌ఫోర్ట్ చొరవతో నిర్మించిన 10 మరుగుదొడ్లు, 21 మూత్రశాలలు, మడ్‌ఫోర్ట్‌లో 16 మరుగుదొడ్లు, 23 మూత్రశాలలు 1120 మంది విద్యార్థులకు సహాయ పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు క్రిషన్ ఫోఫాలియా, ఉమా శ్రీరాములు, సీతా రామాంజనేయులు, సుఖేందు బందు, టాట్యానా ద్యద్యుక్ తోపాటు స్కూల్ ప్రిన్సిపాళ్లు మధుసూదన్ రెడ్డి, ఐరీన్ సుప్రద పాల్గొన్నారు.

# లైవ్ ఇన్ ఏ హెల్తీ స్పేస్ డిజైన్ పోటీల్లో నారాయణ విద్యార్థుల ప్రభంజనం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 05( ప్రజా జ్యోతి )**



విద్యార్థులు చదువులో రాణిస్తూనే ఇతర రంగాల్లో తమ ప్రతిభను చాటి చెప్పేలా హయత్ నగర్ బ్రాంచ్ నారాయణ స్కూల్ యాజమాన్యం తమ విద్యార్థులకు తర్ఫీదు నిచ్చి ప్రోత్సాహాన్ని అందిస్తుందని హయత్ నగర్ నారాయణ స్కూల్ ఏజీఎం రవీంద్రబాబు అన్నారు. 2024 లైవ్ ఇన్ ఏ హెల్తీ స్పేస్ డిజైన్ పోటీలు నిర్వహించగా ప్రపంచవ్యాప్తంగా బంగ్లాదేశ్, బల్గేరియా, కెనడా, ఐస్లాండ్, ఇండియా, ఇండోనేషియా, పాకిస్తాన్,పెరూ, రొమేనియా, టర్కీ,యునైటెడ్ స్టేట్స్ వంటి 11 దేశాల నుండి 9,028 విద్యార్థులు1,641 ఎంట్రీలతో పోటీల్లో పాల్గొనడం జరిగింది. ఈ పోటీల్లో రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ నారాయణ స్కూల్ ఏడవ తరగతికి చెందిన విద్యార్థులు వి.క్రిశాల్ రెడ్డి,వి.రిషన్ రెడ్డి,వి. రిచి రెడ్డి,ఎం.అక్షిత,జి. మాన్విత,పీ.మోక్షిత్ సాయి, కె మానస్వి చంద్రుడు ప్రాజెక్టు పేరుతో సృజనాత్మకత, వినూత్న కార్యక్రమం ఎన్ఎస్ఎస్( నాసా ) ప్రాజెక్టులో అత్యద్భుత ప్రతిభ కనబరచి 11 దేశాల నుండి వచ్చిన విద్యార్థుల నుండి పోటీ తట్టుకొని నిలిచి ద్వితీయ బహుమతి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా హయత్ నగర్ నారాయణ స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాసా ప్రాజెక్ట్ విజేతలుగా ద్వితీయ బహుమతిని సాధించిన విద్యార్థులను ఏజీఎం రవీంద్రబాబు, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ లావణ్య, అకాడమీ డీన్ నసీర్ విద్యార్థులను ఘనంగా సత్కరించి అభినందించారు. నేడు నారాయణ విద్యాసంస్థల కృషి ఫలితంగానే ఈ విజయం సాకారం అయిందని, భవిష్యత్తులో విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులను అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుపుతామని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను అమలు చేసి అభినవ అంబేద్కరుడు సీఎం రేవంత్ రెడ్డి

**-ఎస్సీల 30 సంవత్సరాల కలను సహకారం చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**-కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నిరుపేదల పక్షపాతి**

**-ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి) :**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం తెలిపి అభినవ అంబేద్కర్ గా పేరుందిందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అభివర్ణించారు. ఒక ప్రకటనలో ఆయన పేర్కొంటూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ ఆశించిన సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుజువు చెయ్యడం జరిగిందన్నారు. మాదిగ జాతి గత 30 సంవత్సరాలుగా కంటున్న కలలు నేడు సాకారం అయ్యిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరూ చేయని సాహసాన్ని చేసి అసెంబ్లీలో బిల్లును ప్రవేశ పెట్టడం ఆషామాషీ కాదని తెలిపారు. మాదిగ జాతి ప్రజల గుండెల్లో నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవునిగా కొలుస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఎంతగానో కృషి చేసిన మంద కృష్ణ మాదిగను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణతో ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. మాదిగల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పేర్కొన్నారు.

## Press note



**హైదరాబాద్, ఫిబ్రవరి 5:**

21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ సహకారంతో వింగ్స్ మీడియా మరియు జి 5 మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో మొయినాబాద్లోని J.B. ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (JBIET) లో "మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీసులను ఎలా క్రాక్ చేయాలి" అనే అంశంపై సెమినార్ నిర్వహించబడింది. 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ శ్రీ పి. కృష్ణ ప్రదీప్ విద్యార్థులతో మాట్లాడుతూ కరీంనగర్ ప్రస్తుత కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి గురించి వివరిస్తూ ఆమెను పాఠశాల రోజుల్లో ఆమె సహచరులు ఎలా తక్కువ చేసి చూసారో , దానికి ఆమె పట్టుదల మరియు అంకితభావంతో, ఈ సవాళ్లను అధిగమించి సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఏలా విజయం సాధించిదో ఒక ఉదాహరణగా తెలిపారు .ఆమె రూర్కీకి చెందినవారని, సంపూర్ణ సంకల్పం ద్వారా కలెక్టర్ అయ్యారని పేర్కొంటూ ప్రసాద్ ఆమె గురించి వివరించారు. 21%ర్% సెంచరీ ఐఏఎస్ అకాడమీ చీఫ్ మెంటర్ మరియు డైరెక్టర్ డాక్టర్ భవానీ శంకర్ యుపిఎస్సి విజయం ఉన్నత సంస్థల విద్యార్థులకు మాత్రమే పరిమితమైందనే అపోహను తోసిపుచ్చారు. సరైన వ్యూహం, అంకితభావం మరియు పట్టుదలతో విజయం సాధించొచ్చు అని అన్నారు. JBIET ప్రిన్సిపాల్ డాక్టర్ P.C. కృష్ణమాచారి విద్యార్థులు ఈ సెమినార్ ను సద్వినియోగం చేసుకోవాలని మరియు కళాశాలలో యుపిఎస్సి సివిల్ ఆస్పిరెంట్స్ క్లబ్బు ప్రారంభించినట్లు ప్రకటించారు. 21st సెంచరీ ఐఏఎస్ అకాడమీకి చెందిన నిపుణులు రచించిన పుస్తకాలను ప్రిన్సిపాల్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ శ్రీ జే.వి. కృష్ణ రావు ,డాక్టర్ ఎం. ఆసిఫ్ (కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ & TPO) డాక్టర్ నరసప్ప రెడ్డి (HOD-ECM) డాక్టర్ హిమాన్షు శర్మ (డీన్-అడ్మిన్) డాక్టర్ వెంకట కృష్ణ (&ˇHˇ-%CS) శ్రీ గిరి ప్రకాష్ (డైరెక్టర్, వింగ్స్ మీడియా మరియు G5 మీడియా గ్రూప్) శ్రీ గణేష్ (ఎడిటర్) శ్రీ మహేష్ (మేనేజర్) అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ సారైనా అవకాశం దక్కేనా..?





**-ఏళ్లుగా పార్టీ కోసం నిరంతరంగా కృషి**

**-కార్యకర్తలను కాపాడుకుంటూ వస్తున్న రవీందర్ యాదవ్**

**-పదేళ్లుగా ఎమ్మెల్యే తో ఇబ్బందులు పడినా పార్టీ గెలుపుకు ఎనలేని కృషి**

**-విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి రాక**

**-ఎన్నో ఇబ్బందులు, కష్టాలు తట్టుకొని ముందుకు**

**-అందరి చూపు రవీందర్ యాదవ్ వైపే**

**-శేరిలింగంపల్లి యువనేతకు అవకాశం ఇవ్వాలని కార్యకర్తల విజ్ఞప్తి**

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):**

హైదరాబాద్ అనగానే ఇప్పుడు అందరికి గుర్తుకు వచ్చేది హైటెక్ సిటీ. కీలకమైన ఐటీ ప్రాంతమంతా శేరిలింగంపల్లి నియోజవర్గంలోకి వస్తుంది. ఈ ప్రాంతంలో ఉప్పెనలా యువనేత రవీందర్ యాదవ్ దూసుకు వస్తున్నారు. 20 ఏళ్లుగా భారాసలో కొనసాగుతూ పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. విద్యార్థి దశ నుంచే గులాబీ జెండా పట్టారు. ప్రత్యేక తెలంగాణ కోసం రోడ్డెక్కి ఆందోళన చేశారు. పార్టీ కార్యక్రమాలను జనంలోకి తీసుకువెల్లడమే కాకుండా అన్ని తానై కార్యకర్తలకు అండగా నిలుస్తూ వస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎంతో మంది వస్తుంటారు.. అధికారం పోగానే పోతుంటారు. కానీ ఏళు ్లగా నమ్మకున్న సిద్ధాంతం, ఆరాధ్య దైవంగా భావించే అధినేత కేసీఆర్ మాటలు శిరసా వహిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఊహా తెలిసినప్పటి నుంచి చేతపట్టుకుంది గులాబీ జెండా.. మా గుండెల్లో కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేస్తుంటారు. అలాంటి నేతకు ఏళ్లుగా భారాస మొండి చెయ్యి చూపిస్తూ వస్తుంది. అందరికి ఆత్మీయుడుగా ఉన్నా.. రాజకీయ సమీకరణాలతో పార్టీ మొదటి నుంచి అన్యాయం చేస్తోందన్న భావన స్థానిక ప్రజల్లో వ్యక్తం అవుతోంది. అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎమ్మెల్యే ను గెలిపిస్తే.. అధికారం పోగానే కారు దిగి కాంగ్రెస్ లోకి వెళ్లారు. ఇప్పుడు శేరిలింగంపల్లిలో పార్టీకి పెద్ద దిక్కుగా రవీందర్ యాదవ్ ఉన్నారు. ఎన్ని కష్టాలు పడినా పార్టీ కోసం తన శక్తి వంచన మేర శ్రమిస్తున్నారన్న భావన స్థానిక ప్రజల్లో వ్యక్తం అవుతోంది. ఈ సారైనా రవీందర్ యాదవ్ కు కేసీఆర్ అవకాశం ఇస్తాడా..? అని జోరుగా చర్చించుకుంటున్నారు. కార్యకర్తలు మాత్రం సీనియర్ నేతగా పార్టీ కోసం విస్తృతంగా శ్రమిస్తున్న రవీందర్ యాదవ్ కు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. విద్యార్థి దశ నుంచే గులాబీ జెండా.. గుండెల్లో కేసీఆర్ విద్యార్థి దశ నుంచి రవీందర్ యాదవ్ నాటి టీఆర్ఎస్వీ నేటి బీఆర్ఎస్వీలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంఛార్జ్ గా ఉన్నారు. ఉద్యమంను స్థానికంగా బలోపేతం చేయడంలో రవీందర్ యాదవ్ ఎనలేని కృషి చేశారు. శేరిలింగంపల్లి అంటే ఎక్కువగా సెటిలర్స్ ఉంటారు. అలాంటి ప్రాంతంలోనూ పార్టీని బలంగా జనంలో ఉంచగలిగారు. 2014లో పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత అధికారంను చూసి వలసలు పెరిగాయి. గాంధీ సైతం అప్పుడే పార్టీలోకి వచ్చారు. వచ్చినప్పుడు కూడా పార్టీ నిర్ణయాన్ని రవీందర్ యాదవ్ శిరసావహిస్తూ కలిసి పని చేస్తూ ముందుకు వెళ్లారు. తర్వాత కొన్నాళ్ల నుంచే రవీందర్ యాదవ్ తో పాటుగా ఉద్యమకారులను అణిచివేసేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. కానీ రవీందర్ యాదవ్ తన సొంతగా పార్టీ కోసం పని చేస్తూ విజయం కోసం కృషి చేయగలిగారు. ఉద్యమకారులకు అన్యాయం.. ఇప్పుడైనా న్యాయం జరిగేనా..? పదేళ్లుగా పార్టీ అధికారంలో ఉన్నా నమ్ముకున్న ఉద్యమకారులకు అన్యాయమే జరిగింది. వలస నేతలతో తీవ్ర ఇబ్బందులు పడినా ఏనాడు అధినేత కేసీఆర్ నిర్ణయాన్ని వ్యతిరేకించ లేదు. దాదాపు 20 ఏళ్లకు పైగా పార్టీ కోసం పని చేస్తూ జెండాను మోస్తున్నారు. ఇప్పుడు సామాన్య కార్యకర్తలా ప్రతి దానిలో ముందుండి నడిపిస్తూ కార్యకర్తలకు భరోసాను ఇస్తున్నారు. ఇన్నాళ్లు అన్యాయం జరిగినా ఇప్పుడైనా న్యాయం జరుగుతుందని విశ్వాసంతో ముందుకు సాగుతున్నారు. కార్యకర్తలు సైతం రవీందర్ యాదవ్ కు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**- చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం**

**చేవెళ్ల ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి):**



మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలో ట్రాఫిక్ సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ ముందు వాహనాల తనిఖీని నిర్వహించారు. వాహన తనిఖీల్లో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపిన 12 వాహనాలను మైనర్ డ్రైవింగ్ చేసిన 3 వాహనాలను మొత్తం 15 వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో మైనర్లు వాహనాలు నడపకూడదని మైనర్లకు వాహనాలు ఇచ్చిన ఎడల వాహన యజమానులపై వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. రోడ్డుపై ఇష్టం వచ్చినట్టు వాహనం నడిపి తోటి వారికి ఇబ్బందులు కలిగించడమే కాకుండా ప్రమాదాల కూడా కారణం కాకూడదన్నారు. వాహనానికి సంబంధించిన లైసెన్స్ ఇన్సూరెన్స్ ఆర్సి లను వెంట ఉంచుకోవాలని సూచించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ రేష్ డ్రైవింగ్ లపై కఠినంగా వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బీసీ కులగణన బిల్లులు ఆమోదించిన కాంగ్రెస్ ప్రభుత్వం

-వి జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):




ఎస్సీ వర్గీకరణ బీసీ కులగణన బిల్లును ఆమోదించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం... భాషిపాక యాదగిరి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వివేకానంద నగర్ డివిజన్ ఎస్సీ ల చిరకాల కోరిక అయినటువంటి ఏబిసిడి వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్నారు బీసీల దశాబ్దాల పోరాటం బీసీ కుల గణన ఈ రెండు బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి దళితుల పక్షాన బీసీల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.బుధవారం నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాలకు వివేకానంద నగర్ డివిజన్ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ... వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు వర్గీకరణ పోరాటంలో అమరులైన అమరవీరులకు జోహార్ అర్పిస్తూ బీసీ కులగలను కోసం పోరాటం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునాకృతజ్ఞతలు అన్నారు బీసీ కులగనను మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు ప్రభుత్వం ఎల్లవేళలా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొరపల్లి పరుశురాములు వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగుల మల్లేష్ బొల్లం యాకయ్య బి యాదగిరి,మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయం ముందు ధర్నాకి వెళ్తున్న భేరి రామచందర్ యాదవ్ ని అడ్డుకున్న పోలీసులు

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):



తెలంగాణ రాష్ట్రం 33 జిల్లాల్లో యాదవులకు ఒక్క అధ్యక్ష పదవి కూడా ఇవ్వకుండా అన్యాయం చేసిన బిజెపి కార్యాలయం ముందు యాదవుల బీసీ సంఘాల ధర్నా. బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాములేటి యాదవ్ ఆధ్వర్యంలోధర్నా చేస్తుండగా పోలీసులు అడ్డుకోవడం జరిగింది. యాదవ నాయకులు అభిమానులు కార్యకర్తలు ధర్నా చేస్తుండగా పోలీసులు అడ్డుకొని వెలగొట్టడం చెల్లాచెదురు చేయడం ఆ తర్వాత పోలీసుల చేతికి చిక్కిన యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు పాములేటి యాదవ్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్,సపోర్టుగా వచ్చిన బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ను బిజెపి ఆఫీసు వద్ద అరెస్ట్ చేసి కొద్ది సేపటి తర్వాత వదిలివేయడం జరిగింది. పోలీసులు అడ్డుకోవడం చెల్లా చెదురు చేయడం జరిగింది యాదవులకు అన్యాయం జరిగిందని 33 జిల్లాల్లో ఒక్క అధ్యక్ష పదవి కూడా ఇవ్వలేదని కేంద్ర పార్టీ కార్యాలయంలో కూడా కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక్క ముఖ్యమైన పదవి కూడా ఇవ్వలేదని పోలీసులకు తెలియజేస్తూ వాగ్ వివాదానికి దిగారు అక్కడి నుంచి పోలీసులు పంపి వేసిన తర్వాత మోజంజాయి మార్కెట్ వద్ద బైఠాయించి గేటు వద్ద ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. ముఖ్యంగా బిజెపి పార్టీ బీసీ ముఖ్యమంత్రి అని నినాదం చేస్తూనే బీసీలకు ముఖ్యంగా యాదవులకు అన్యాయం చేయడం సహించరానిదని చెప్పడం జరిగింది ముఖ్యమైన పదవుల్లో ఏ ఒక్క యాదవ కులానికి 33 జిల్లాల్లో కూడా ఒక్క అధ్యక్ష పదవి కూడా ఇవ్వని బిజెపి పార్టీని గుణపాఠం చెప్తామని రాష్ట్రంలో యాదవుల సత్తా ఏమిటో చూపిస్తామని బేరి రామచందర్ యాదవ్ తెలియజేశారు పాములేటి యాదవ్ మాట్లాడుతూ యాదవులకు అన్యాయం చేస్తే ధర్నాలు చేయడమే కాకుండా మేము రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేసి యాదవుల హక్కులను మేము సాధించుకుంటామని అన్యాయం జరిగితే సహించేది లేదు మేము న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని యాదవ కుల నాయకులకు సంఘాలకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ కి సపోర్టుగా బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు సాయన్న మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని కాంగ్రెస్ పార్టీ కూడా 42% కామారెడ్డి డిక్లరేషన్లు రిజర్వేషన్ ఇస్తామని ఇప్పుడు మాట మార్చి మా పార్టీ వాళ్లకు బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తామని అనడం సోచనియంఅ అన్యాయాన్ని మేము సహించం బిజెపి పార్టీలో అగ్రవర్ణాలకు పెద్దపీట వేస్తూ కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రాష్ట్ర వ్యాప్తంగా కార్యవర్గాలు ఏర్పాటు చేయడంలో యాదవులకి కాకుండా ప్రతి బీసీలకు ఒక్కరికి అన్యాయం జరిగిందని న్యాయం జరిగే వరకు బీసీల పోరాటం ఆగదని బీసీల సత్తా ఏంటో మీరు కళ్లారా చూస్తారని స్థానిక ఎన్నికల్లో మీ పార్టీ వాళ్లను ఓడించడమే ఏకైక లక్ష్యంగా ముందుకు పోతామని తెలియజేశారు.

## అర్ధరాత్రి అక్రమ మట్టి రవాణా....

-లక్ష్మాపూర్ లో జోరుగా మట్టి దందా

-లారీ యజమానికి 30 వేల రూపాయల జరిమాన

శామీర్ పేట్, ఫిబ్రవరి 05,(ప్రజాజ్యోతి)



అర్ధరాత్రి అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా లక్ష్మాపూర్ నుండీ మట్టిని తరలిస్తున్నారనే సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు దాడి చేసి మట్టి తరలిస్తున్న ఒక టిప్పర్ ను పట్టుకొని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. బుధవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ రజనీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం, లక్ష్మాపూర్ గ్రామం నుంచి భారీ ఎత్తున మట్టిని తరలిస్తున్నారు. గత కొన్ని రోజులుగా అక్రమ మట్టి రవాణా జరుగుతున్నా రెవెన్యూ అధికారులు కనీస చర్యలు తీసుకోకపోవడం పై పలు ఆరోపణలు వస్తున్నాయి.నమ్మదగిన సమాచారం మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రజనీకాంత్ లక్ష్మాపూర్ ప్రాంతానికి చేరుకుని మట్టిని తరలిస్తున్న టిప్పర్ లారీని పట్టుకుని మండల తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న లారీ యజమానికి ముప్పై వేల రూపాయల జరిమాన విధించినట్లు మండల తహసీల్దార్ వెంకట నర్సింహా రెడ్డి తెలిపారు.అనుమతులు లేకుండా అక్రమ మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు.

## ప్రమాద బాధిత కుటుంబానికి చేయూత

– ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్న డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి



చేవెళ్ల ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి):

ప్రమాద బాధిత కుటుంబానికి అండగా ఉంటానని డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధి కమ్మేట గ్రామానికి చెందిన గొల్లగూడెం యాదయ్యకు బ్రెయిన్ లో బ్లడ్ ఫ్లాట్ అయినట్టు డాక్టర్లు తెలిపారు. వైద్య ఖర్చులకోసం తమకున్న ఆస్తి మొత్తం అమ్మి వైద్యం చేయించిన పూర్తిగా నయం కాకపోవడంతో అతనికి కాలు చెయ్యి పడిపోయి కుటుంబ పరిస్థితి దీనంగా ఉండడంతో విషయం తెలుసుకున్న డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి పదివేల రూపాయలు బాధిత కుటుంబానికి అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆగిరెడ్డి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని మానవత దృక్పథంతో ఆదుకోవాలని పిలుపునిచ్చారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, చేవెళ్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం

అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి05( ప్రజా జ్యోతి )



కుటుంబ సభ్యులతో గొడవ పెట్టుకొని ఇంటి నుండి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల మేరకు మెట్టు మండలం మునగనూరు టెలిఫోన్ కాలనీకి చెందిన మేడారం శ్రీనివాస్ వృత్తిరీత్యా కార్పెంటర్. ఈనెల 3న సాయంత్రం వారి కుటుంబంలో చిన్న గొడవ పెట్టుకుని మరుసటి రోజు ఉదయం 9 గంటల సమయంలో ఇంటి నుండి బయటకి వెళ్లి పోయాడు. సాయంత్రం అయినా తన కొడుకు తిరిగి ఇంటికి చేరుకోకపోవడంతో తండ్రి మేడారం మదనాచారి శ్రీనివాస్ కు కాల్ చేయగా స్విచ్ ఆఫ్ అని వచ్చింది. తన కుమారుడి ఆచూకీ కోసం బంధువుల ఇళ్లలో పరిసర ప్రాంతాల్లో వాకాబు చేసిన ఫలితం లేకపోవడంతో మదనాచారి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపారు.

## మహంకాళి సికింద్రాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడిగా గుండగోని భరత్ గౌడ్...

**-బిజెపి అధ్యక్షుడు భరత్ గౌడ్..**

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి)**



మహంకాళి సికింద్రాబాద్ జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడిగా గుండగోని భారత్ గౌడ్ నియామకం అయ్యారు.బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ అనీష్ వర్మ బుధవారం ఆయనను కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతు మహంకాళి సికింద్రాబాద్ జిల్లాలో బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని,అదేవిధంగా తనపై నమ్మకంతో ఈ పదవి రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

## కురుమ గొల్ల యాదవ ఆరాధ్య దైవం బీరప్ప విగ్రహాల ఊరేగింపు



**కల్హే ర్. 5. ఫిబ్రవరి ప్రజా జ్యోతి...**

సంగారెడ్డి జిల్లాలో పకల్హేర్ మండల కేంద్రంలో బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కోసం ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. గొల్ల కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో విగ్రహాలను ట్రాక్టర్లో పెట్టి ప్రదర్శించారు. మహిళలు నృత్యాలు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు. ఎన్నాళ్ళ మలగొండ.. సంబు, మల్గొండ. గ్రామస్తులు , యాదవ సంఘం బాధ్యులు ప్రజలు భక్తులు.పాల్గొన్నారు.

## నూతన ఐటీ అర్డర్లను అందుకున్న దేవ్ ఐటీ

**ఖైరతాబాద్,ఫిబ్రవరి5(ప్రజాజ్యోతి) :**

DEV
IT Simplified

క్లౌడ్ సర్వీసెస్, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, ఎంటర్ప్రైజ్ అప్లికేషన్స్ మరియు మేనేజ్డ్ ఐటీ సర్వీసెస్ అందించే గ్లోబల్ ఐటీ మరియు ఐటీఈఎస్ కంపెనీ అయిన దేవ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లిమిటెడ్ రెండు ముఖ్యమైన సైబర్ సెక్యూరిటీ ప్రాజెక్ట్ లను పొందినట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ దేవ్ ఐటీ కంప్లైయన్స్ గైడెన్స్ను అందిస్తుందన్నారు. క్లయింట్లు ఐఎస్ఓ హిపా మరియు జిడిపిఆర్ ప్రమాణాలను చేరుకోవడంలో ఉందన్నారు. ప్రపంచ స్థాయి సైబర్ భద్రతా సేవలను స్వీకరించడం, ఆవిష్కరించడం మరియు అందించడంలో మా సామర్థ్యం మమ్మల్ని ఇష్టపడే భాగస్వామిగా నిలబెట్టిందన్నారు. ఇది భవిష్యత్తు కోసం అన్లాక్ చేసే అవకాశాల గురించి మేము సంతోషిస్తున్నామన్నారు. క్లౌడ్ బిజినెస్ యూనిట్ మూడు ప్రధాన ఎంటర్ప్రైజ్ మూసివేతలను సాధించింది, ఇది కీలక విజయాన్ని సూచిస్తుంది. మొదటి ప్రాజెక్ట్లో యుఎస్ఏ లోని హెల్త్కేర్ క్లయింట్ కోసం 2,300 సాప్ బిఐ నివేదికలను పవర్ బీఐ కి మైగ్రేట్ చేయడం ఉంటుందన్నారు. క్లయింట్ యొక్క ప్రస్తుత సాప్ బిఐ వాతావరణాన్ని అంచనా వేయడానికి మరియు సజావుగా వలస కోసం ఒక కోర్సును రూపొందించడానికి, పవర్ బీఐ కి భవిష్యత్తులో పరివర్తనలకు ఈ చొరవ ఒక ఆవిష్కరణ దశతో ప్రారంభమవుతుందన్నారు.

## పాపిరెడ్డి నగర్ లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు బస్తీ వాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

**-సంక్షేమ సంఘం ఎన్నికలలో పులి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి**

**-ఇంటి యజమానులకు విజ్ఞప్తి చేసిన అధ్యక్ష అభ్యర్థి చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి) :**



పాపి రెడ్డి నగర్ లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు బస్తీ వాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష అభ్యర్థి చిట్టి రెడ్డిశ్రీధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఈనెల 7న జరగనున్న తరుణంలో బుధవారం అధ్యక్ష అభ్యర్థి చిట్టి రెడ్డిశ్రీధర్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచి పులి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటి యజమానులను కోరారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ బస్తీ సమస్యలపై ఏలాంటి అవకతవకలు ఉన్నా ఎల్లప్పుడూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు. గత నాయకులు బస్తీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చడంలో విఫలమయ్యారని అన్నారు. మమ్మల్ని ఓటేసి గెలిపిస్తే మేము ఇచ్చిన కరపత్రాలలోని ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని ఇంటి యజమానులకు హామీ ఇచ్చారు. పాపిరెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం లో గత రెండు సంవత్సరాల కాలంలో వచ్చిన ఆదాయాన్ని మాజీ అధ్యక్షుడు పూర్తిగా తప్పుడు లెక్కలు చూపించారని ఆయన ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూతన ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులు ఇచ్చినప్పుడు మాజీ అధ్యక్షుడు తన కార్యాలయంలో ప్రతి ఒక్కరి దగ్గర డబ్బులు తీసుకొని పని చేశాడని, కానీ నేను నా సొంత సొంత డబ్బులతో దాదాపు 600 మందికి ఉచితంగా డిజిటల్ కార్డులు ఇప్పించానని అన్నారు. అలాంటి నాపై కాలనీలో దుష్ప్రచారం చేయడం



ఎంతవరకు సమంజసమని అన్నారు. పులి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మరోసారి కాలనీ ఇంటి యజమానులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం పాపి రెడ్డి నగర్ లోని పలు బస్తీలలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పులి గుర్తుపై ఓటు వేసి శ్రీధర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని, ఐదు పర్యాయాలు ఒకరి అధ్యక్షుడిగా ఉంటున్నారని ఈ ఎన్నికలలో మార్పు రావాలని ప్రతి ఒక్క ఇంటి యజమాని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్డ రామి రెడ్డి, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, మాయ బాల నరసయ్య, ఎడ్ల సంపత్ రెడ్డి, తడికల రాజీ రెడ్డి, వావిళ్ళ బుగ్గయ్య, దాకురి అక్కిరెడ్డి, చర్ల సత్యనారాయణ రెడ్డి, మల్లేశ్ యాదవ్, శ్రీ కాంత్, రాజనర్సింహ రెడ్డి, శరత్ రెడ్డి, వీరన్న, రొండ్ల రవీందర్ రెడ్డి, సునీల్, సాయి బాబా, వెంకటేశ్వర రెడ్డి, రమేష్ గుప్త, దొడ్డ సాయి రెడ్డి, మోహన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, స్వామి, రాజిరెడ్డి, యాదగిరి వద్దిర, మహేందర్ రెడ్డి, మల్లికార్జున్, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ మెట్టి, జైపాల్ రెడ్డి, ఇంద్ర సేనా రెడ్డి, రాములు, మల్లారెడ్డి, భాస్కర్, పాండు, శ్రీనివాస్ రెడ్డి, వినోద్, కర్నాకర్ రెడ్డి, వెంకటేష్,స్వామి, నాగరాజు, రవి, శేఖర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నర్సింహులు, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రవి, సుదర్శన్, రాజేందర్, భూ లక్ష్మి, మంజుల, కృష్ణా రెడ్డి, బుచ్చి రెడ్డి, భాస్కర్, ప్రకాష్, శివ గుప్త, సోమి రెడ్డి, రాజు కాలనీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## డప్పు దరువు చప్పులతో దద్దరిల్లిన చేవెళ్ల



**- డప్పుతో దరువేసిన ఎమ్మెల్యే యాదయ్య**

**- వేల గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనకు మాదిగలు ఏకం కావాలి**

**- ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతల శివ శంకర్ మాదిగ**

**చేవెళ్ల ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల పట్టణ కేంద్రం మాదిగల డప్పుల దరువు చప్పులతో మారుమూగింది. వర్గీకరణ సాధనకు తలపెట్టిన వేయి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన కార్యక్రమానికి మాదిగలంతా ఏకమై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతల శివ శంకర్ మాదిగ అన్నారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి వందలాది మంది మాదిగలు భారీగా తరలివచ్చి డప్పులతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బ్యాతల శివశంకర్ మాదిగ, మండల అధ్యక్షుడు ఉరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు అనంత రాములు పాల్గొన్నారు. గెస్ట్ హౌస్ నుంచి మాదిగలు డప్పు దరువు చప్పులతో ర్యాలీ నిర్వహిస్తూ మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ర్యాలీ శంకర్పల్లి చౌరస్తా నుండి షాబాద్ చౌరస్తా వరకు డప్పులతో ప్రదర్శనను నిర్వహించారు. మందకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. వేయి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన కార్యక్రమానికి మాదిగలంతా ఏకం కావాలని




అన్నారు. డప్పు ర్యాలీలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని డప్పు చేతబట్టి దరువేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మాదిగ సమాజానికి ఇది ఒక చారితత్మకమైన రోజని పేర్కొన్నారు. 30 ఏళ్ల వర్గీకరణ పోరాటం సంపూర్ణంగా సహకారం కాబోతుందని అన్నారు. ఎస్సీల వర్గీకరణ మూడు విభాగాలుగా విభజించారన్నారు. సీఎంకు సబ్ కమిటీ చైర్మన్ కు సభ్యులకు మాదిగ జాతి తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు మాదిగలు భారీగా పాల్గొన్నారు.



# ఎన్నికల్లో గెలిచిన రెండు నెలల్లోనే అక్రమ వాటర్ లను తొలగింపు చేస్తా

## ఊట్ల చంద్ర రెడ్డి



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి) :**

ఈ నెల 07 శుక్రవారం నాడు జరిగే ఎన్నికల్లో మరోమారు అధ్యక్షుడిగా గెలుపొందిన రెండు నెలల్లోనూ పాపిరెడ్డి నగర్ బస్తీలో కొనసాగుతున్న అక్రమ వాటర్ ప్లాంట్ ను తొలగింప చేస్తానని ఆవు దూడ గుర్తుతో అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం పాపిరెడ్డి నగర్ బస్తీలోని రోడ్ నెంబర్ 12 మధ్యలో నిర్వహించిన ఆత్మీయ సమావేశం (ఎన్నికల బహిరంగ సభ) కు బస్తి ఇంటి యజమానులు పెద్ద ఎత్తున హాజరై ముక్త కంఠంతో చంద్ర రెడ్డికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ అభివృద్ధి కోసం తాను అహర్నిశలు శ్రమిస్తున్న విషయం ఇంటి యజమానులు అందరికీ తెలిసిన విషయమన్నారు. సమస్యల పరిష్కారం కోసం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అందిస్తున్న సహకారానికి బస్తి వాసుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉండే తనపై అసత్య ఆరోపణలు చేస్తూ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రత్యర్థి క్రూరమృగం విశ్వప్రయత్నం చేస్తుందన్నారు. ఇంటి యజమానులను తప్పుదోవపట్టిస్తూ ఓట్లు దండుకొని అందలమెక్కలని ప్రయత్నిస్తున్న మృగాన్ని ఓడగొట్టి బస్తి నుంచి తరిమివేసేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలన్నారు. దేవదేవుళ్లకు ప్రతిరూపం ప్రజల ఆరాధ్యమైన అవుదూడ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో మరోసారి అధ్యక్షుడిగా తనను గెలిపించాలని చంద్రారెడ్డి ఇంటి యజమానులకు విజ్ఞప్తి చేశారు. బస్తి లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని తండ్రి సమానంగా భావించే హన్మంత్ రెడ్డి ప్రత్యర్ధులు ఇచ్చిన స్క్రిప్ట్ ను పట్టుకొని నా పై అసత్య ఆరోపణలు చేయడం దురదృష్టకరం. ఇదే విషయమై నేను ఎక్కడ వసూళ్లకు పాల్పడ్డానో నిరూపించాలని హన్మంత్ రెడ్డి ని నిలదీయగా ప్రత్యర్ధులు చెప్పినట్లు చేయాల్సి వచ్చిందని నన్ను క్షమించమని హన్మంత్ రెడ్డి వివరణ ఇచ్చినట్లు చంద్రారెడ్డి బస్తి వాసుల సమక్షంలో తెలిపారు. గత ఎన్నికల్లో ఓడిన ప్రత్యర్థి రాంరెడ్డి కి తమ కమిటీ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్ ఇతర కమిటీ సభ్యుల సలహాల మేరకు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శిగా దొడ్ల రామ్ రెడ్డికి అవకాశం కల్పించాము. గత మూడేళ్ల కాలంలో తాను కూడా ఓ సభ్యుడిగా ఉండి తీరా ఎన్నికల సమయంలో ప్రత్యర్థుల పంచిన పోయి తనపై అసత్య ఆరోపణలు చేయడం దురదృష్టకరం . అదిగాక ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల గుర్తుకు సంబంధించిన విషయంలో ఒక రూమ్ లో ఆవు దూడను, పులిని ఉంచితే ఆవు దూడ ను తిని పులి బయటకు వస్తుందంటూ ఎగతాళి ప్రచారాలతో తన క్రూరత్వాన్ని చూపిస్తున్నారు. ఆలయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన తాను ఇలాంటి వ్యాఖ్యలు చేస్తూ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధిగా ప్రవర్తిస్తూ గెలవాలనే క్రూరమృగంలా ప్రయత్నం చేస్తున్నాడు. ఇలాంటి వ్యక్తులు సహకరిస్తున్న ప్రత్యర్థి ని తప్పక ఓడించాల్సిన పరిస్థితి ఇంటి యజమానులపై ఉందని చంద్రారెడ్డి స్పష్టం చేశారు. రామకృష్ణారెడ్డి బస్తికి ఒరగబెట్టింది



ఏమీలేదు : కె.వెంకటేష్ పాపిరెడ్డి నగర్ బస్తి కి తానే ఫౌండర్ అంటూ బస్తి వాసులను తికమక పెట్టె రామకృష్ణ రెడ్డి బస్తి కి ఒరగబెట్టింది ఏమిలేదని స్థానిక నేత కె.వెంకటేష్ పేర్కొన్నారు. ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా నిర్వహించిన బహిరంగ సమాశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చంద్రారెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఒకరినొకరు కొట్టుకున్న అభ్యర్థులందరూ ఏకమై బస్తీని అభివృద్ధి పథంలో నడిపే నాయకుడు చంద్రారెడ్డి ని ఓడించేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారన్నారు. 07న జరిగే ఎన్నికల్లో ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అధ్యక్షుడిగా చంద్ర రెడ్డిని మరోమారు గెలిపించాలని వెంకటేష్ ఇంటి యజమానులకు విజ్ఞప్తి చేశారు. బస్తి అభివృద్ధి కి చంద్రారెడ్డి చేస్తున్న సేవలు ఎనలేనివి..సీనియర్ నేత శ్రీనివాస్ రెడ్డి పాపిరెడ్డి నగర్ బస్తి లోని ప్రతి సమస్యను ఎప్పటికప్పుడు తెలుసుకొని స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్న చంద్రారెడ్డి సేవలు ఎనలేని వని పాపిరెడ్డి నగర్ బస్తీకి చెందిన సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. బస్తీలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బస్తీని ఎంతగానో అభివృద్ధి పరిచిన ఘనత చంద్రారెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. మరోమారు చంద్రారెడ్డి ని అధ్యక్షులుగా గెలిపించుకోవాలని ఇంటి యజమానులకు విజ్ఞప్తి చేశారు. ఆలోచనతో పనిచేసే నాయకులు కావాలి కానీ, ఆవేశపరులు మనకు అవసరం లేదన్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ బస్తివాసులు అందుబాటులో ఉంటూ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్లే చంద్ర రెడ్డి నాయకత్వంలోనే బస్తి వాసులందరూ నడవాలి అనుకుంటున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ 07 న జరిగే ఎన్నికల్లో ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి చంద్రారెడ్డిని మరోమారు అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఇంటి యజమానుల పైనే ఉందని ఆయన స్పష్టం చేశారు. బస్తీ సమస్యల పరిష్కారమే చంద్రారెడ్డి ధ్యేయం సీనియర్ మహిళా నాయకురాలు శ్రీలత బస్తీలోని ప్రతి సమస్యను ఎప్పటికప్పుడు తెలుసుకొని సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులకు తెలియపరచి పరిష్కరించడమే చంద్రారెడ్డి ఏకైక లక్ష్యమని బస్తీకి చెందిన సీనియర్ మహిళా నాయకురాలు శ్రీలత తెలిపారు. ఆత్మీయ సమావేశానికి హాజరైన ఆమె మాట్లాడుతూ బస్తీ సమస్యలను చంద్రారెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగానే తక్షణమే పరిష్కరించే చంద్రారెడ్డి నాయకత్వంలోని మహిళలందరూ నడుస్తామని స్పష్టం చేశారు ఏడున్న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి చంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు ఫోటోలకు ఫోజులు ఇచ్చే నాయకుల ను మట్టి కల్పించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని శ్రీలత పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి సీనియర్ నాయకుడు మారెళ్ల శ్రీనివాస్ ఈ నెల 7 శుక్రవారం నాడు ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాపిరెడ్డి నగర్ బస్తీలోని రోడ్ నెంబర్ 9 శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో నిర్వహించే సంక్షేమ సంఘం ఎన్నికల్లో ఇంటి యజమానులు అందరూ తప్పక తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బస్తీకి చెందిన సీనియర్ నాయకుడు మారెళ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు .అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే చంద్రారెడ్డిని ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అధ్యక్షుడిగా మారో మారు గెలిపించుకోవాల్సిన అవసరం ఇంటి యజమానుల పైనే ఉందని ఆయన పేర్కొన్నారు. ఓటు వేసేందుకు వచ్చి ఇంటి యజమానులు స్టీరింగ్ కమిటీ ఇచ్చిన ఐడి కార్డుతో పాటుగా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డును తప్పక తమ వెంట తీసుకుని వచ్చి ఓటు వేయాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# గుట్ట చదును పనులను పరిశీలించిన తహశీల్దార్

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి5(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో అసైన్డ్ భూములో జరుగుతున్న గుట్ట త్రవ్వకాలను బుధవారం తహశీల్దార్ శ్రీనివాస్ రావు సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు లింగంపల్లి గ్రామ శివారులో 230 సర్వే నెంబర్ లో కొంత మంది అక్రమంగా గుట్టను త్రవ్వకొని సాగు భూమి గా మార్చుకుంటున్నారని పిర్యాదు రావడంతో సందర్శించి పనులను నిలిపివేసినట్టు ఆయన తెలిపారు.ఇక్కడ ఎటువంటి పనులు జరుపవద్దని ఆదేశించారు.ఆయన వెంట ఆర్ఐ మహమ్మద్ జూనియర్ అసిస్టెంట్ సాయులు ఉన్నారు.



# బీసీ కుల గణన బిల్లు చారిత్రాత్మక నిర్ణయం

**-కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్**

**-42 శాతం రిజర్వేషన్లు కల్పిస్థామని ప్రకటించడం హర్షనీయం**

**యాచారం, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):**



ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్థామని ప్రకటించడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీ కులగణనతో బీసీ కులాలకు సాధికారత చేకూరుస్తామని సార్వత్రిక ఎన్నికల ముందు ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారని గుర్తు చేశారు. వెనుక బడిన అణగారిన కులాల అభ్యున్నతికి. పాటుపడే ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అన్నారు. బీసీ కుల గణన బిల్లు చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. కొందరు ప్రతిపక్ష రాజకీయపార్టీలు కావాలనే బిసిల లెక్కలలో తప్పుడు లెక్కలు చూపించారని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. బిసి గణన నేడు దేశానికే ప్రామాణికంగా నిలుస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన ఆమోదించకపోయినా బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితోనే ఉందని బీసీల పట్ల తగిన నిర్ణయం తీసుకుందన్నారు. బిసి కులాలంతా రిజర్వేషన్లను స్వాగతించి ప్రభుత్వానికి మద్దతు పలకాలని కోరారు. ఎందుకు ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ దుర్గమ్మ సరోజనమ్మ మైసమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

**చేవెళ్ల ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి):**




చేవెళ్ల మండల పరిధిలోని పామెన గ్రామము నందు శ్రీశ్రీశ్రీ దుర్గమ్మ సరోజనమ్మ మైసమ్మ దేవతల విగ్రహ ప్రతిష్టా కార్యక్రమము ఈనెల 6, 7 తేదీలలో నిర్వహిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. పూజ కార్యమ్రముల వివరములు తేది: 06-02-2025 గురువారం: ఉ 10:00 గంటల నుండి గణపతి పూజ పుణ్యా హాహచనము, అఖండ దీపారాధన, సర్వతో భద్రస్థాపము, ఉ 11:45న నుండి విగ్రహాల ఊరేగింపు మం01-45నిమిషల నుండి మంట పస్థాసనము ఆరాధన, హెూమము మం03:00 గంటల నుండి జలాదివాసము, 4: 00గంటల నుండి ధాన్యాదివాసము, సా 6: 00గంటల నుండి శయ్యాది వాసము రాగం 9:00 నుండి అఖండ భజన కార్యక్రమము తేది:07-02-2025 శుక్రవారం : ఉ 9:30నిల నుండి యంత్ర జపము, అభిషేకము విగ్రహాలకు స్నానము ఉ 10:30ని ల నుండి విగ్రహల ను గుడులకు చేర్చుట ఉ? 11:44ని?లకు యంత్ర ప్రతిష్ట వెంటనే విగ్రహముల ప్రతిష్ట, అలంకరణ నేత్రోన్మీలనము, నైవేద్యము పూర్యాహుతి, మహా మంగళ హారతి, వేద ఆశీర్వచనము 08-02-2025 శనివారం: ఉ? 10:00గం?లకు నుండి అమ్మవారులకు భోనాలు సమర్పణ కార్యక్రమం 09-02-2025 ఆదివారం: ఉ? 10:00గం?లకు నుండి రంగము కార్యక్రమము భవిష్యవాణి పోతురాజుల విన్యాసాలు కార్యక్రమాలు ఉంటాయని ఇట్టి కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రాసాదములు స్వీకరించి అమ్మవారి కృపను పొందగలరాన్నారు.

# ఏడాది దాటినా పూర్తిస్థాయిలో అమలు కాని హామీలు

**-మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్**

**-మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పాశ్శా భాష**



**యాచారం, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):**

గత శాసనసభ ఎన్నికల్లో హామీలు ఎన్నో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది దాటిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండల బారాస అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష అన్నారు. మండల కేంద్రంలో బుధవారం భాష ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాష రమేష్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల హామీల అమల విషయంలో ఏ ఒక్క హామీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. అమలకు సాధ్యం కాని హామీలతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి హామీలతో ప్రజల్ని మభ్యపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పనున్నారని అన్నారు. ఈ నెల 9న మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్స్ లో బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత సమావేశం జరగనుందని సమావేశానికి ముఖ్యులుగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ కారింగు యాదయ్య, మాజీ సర్పంచ్ హాబీబుద్దీన్, బిఆర్ఎస్వై నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఖాజు మొమ్మద్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మండలి గోపాల్, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి వెంకటేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి05( ప్రజా జ్యోతి)**




ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో బుధవారం యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ అనే కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం కళాశాల విద్యాశాఖ ఆదేశానుసారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా.పి. సురేష్ బాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలను పెంపొందించుకోవాలని మంచి ఆలోచనలు నూతన ఆవిష్కరణలకు తోడ్పడుతాయని అలాగే వ్యాపార దృక్పథం ఉన్న ఆలోచనలు మనకు ఆదాయాన్ని కూడా సమకూరుస్తాయని ఈ "యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్" అనే కార్యక్రమంలో ఎక్కువమంది భాగస్వాములు కావాలని సూచించారు. వై ఎఫ్ ఎస్ ఐ కోఆర్డినేటర్ డా. ఇ. యాదగిరి రెడ్డి, వై ఎఫ్ ఎస్ ఐ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ గురించి, (ఐడియా) ఆలోచనలను సమర్పించడం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వి. ఇందిరా, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి. నరసింహ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎస్. శారదా దేవి, టి ఎస్ కే సి మెంటార్ నాగరాజు, వెంకట్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# వేయిల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్**

**-యెన్కెపల్లి మాజీ ఎంపిటిసి దప్పు ఆనంద్**

**మొయినాబాద్ ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి )**



ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల ఫిబ్రవరి 7 న హైదరాబాదులో నిర్వహిస్తున్న వేయిల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని, యెన్కెపల్లి మాజీ ఎంపిటిసి డప్పు ఆనంద్ పిలుపునిచ్చారు, ఊరంతా డప్పుల చప్పులతో ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ డప్పు ఆనంద్ మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల నుండి అలుపెరుగనిపోరాటం చేసింది, అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ను స్థాపించిన నుండి మాదిగలకు మాత్రమే కాదు సబ్బండ వర్గాల కోసం పని చేసిందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ పోరాటం వారని అందిన ఫలాలు నేడు అన్ని కులాలు పొందుతున్నాయి తెలిపారు.సబ్బండ వర్గాల రాజా ప్రయోజనాల కోసం పోరాటం చేసి ఎన్నో విజయాలు సాధించిన సంఘం గుర్తు చేశారు, ఆరోగ్యశ్రీ పథకం రావడం మందకృష్ణ మాదిగ కృషి అని అన్నారు. ఏబిసిడి వర్గీకరణ అమలు జరిగితే మాదిగలతో మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. భవిష్యత్ తరాల అభివృద్ధి కోసం వర్గీకరణ అవసరమని తెలిపారు. ఫిబ్రవరి 7న జరగబోయే కార్యక్రమం విజయవంతం చేయాలని డప్పు ఆనంద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాలాటి లక్ష్మణ్, చేవెళ్ల ప్రశాంత్, డప్పు దర్శన్, మహేష్ బాబు ముదిరాజ్, మల్కాపురం గోపాల్, చేగూరి సుధాకర్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ లో నిర్మాణంలో ఉన్న సెల్లార్ కూలి ముగ్గురు కూలీలు మృతి







**ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి**

నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవన నిర్మాణానికి చేపట్టిన సెల్లార్ గోడ కూలి ముగ్గురు కూలీలు మృతి చెందిన ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళితే... ఎల్బీనగర్ లోని చంద్రపురి కాలనీలో సెల్లార్ తవ్వకాలు చేపడుతున్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం ముల్లు పల్లి గ్రామానికి చెందిన కూలీలు పనులు చేస్తున్న క్రమంలో సెల్లార్ కూలడంతో భారీ స్థాయిలో మట్టి మీదపడడంతో ముగ్గురు కూలీలు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుల వివరాలు.. అలకుంట్ల వీరయ్య(48), వీరయ్య కుమారుడు అలకుంట్ల రాము(18), వీరయ్య బావమరిది ముద్దంగుల వాసు(17) మృతి చెందారు. నల్గొండ జిల్లా చింతపల్లికి చెందిన దశరథ(32) అనే కూలీ తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్ కు తరలించారు. సెల్లార్ కూలి ముగ్గురు మృతి చెందిన సంఘటన స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సరైన రక్షణ చర్యలు తీసుకోకుండా సెల్లార్ నిర్మాణం చేపట్టిన నిర్మాణదారుల పైన,వీరికి పర్మిషన్ ఇచ్చినటువంటి జిహెచ్ఎంసి అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సెల్లార్లో ఇంతలా మట్టి తవ్వుతుంటే చోద్యం చూస్తూ ఉన్నటువంటి ఎమ్మార్వో పైన కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు మేలుకొని అక్రమ సెల్లార్ల నిర్మాణం చేపట్టే ప్రతి ఒక్కరి పైన కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సెల్లార్ త్రవ్వి నిర్మాణం చేపట్టినటువంటి బిల్లరు చనిపోయిన మృతుల కుటుంబాలకి ఒక్కొక్కరికి 25 లక్షల చొప్పున, హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారికి పది లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ వెంకటేశ్వర్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ గీత జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య మాన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,



# వర్గీకరణ తో సహా ఇచ్చిన ప్రతి హామిని నేరేవేర్చిన ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే









**- చేవెళ్ల కాంగ్రెస్ ఇన్చార్జి భీం భరత్!**

**- రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు టి. యు. ఎఫ్ ఐ .డి .సి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ చల్ల నరసింహ రెడ్డి గారు మరియు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్**

మొయినాబాద్ ఫిబ్రవరి 5 ( ప్రజా జ్యోతి )

ఈ దేశంలోనే ఎన్నికైన సంవత్సరం లోపు ఇచ్చిన ప్రతి హామీని వర్గీకరణతో సహా నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్చార్జి భీమ్ భరత్ తెలిపారు. బుధవారం నాడు బీసీలకు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్, దళిత వర్గీకరణ అమలు నిర్ణయాలను ప్రభుత్వం తీసుకున్న నేపథ్యంలో ఏర్పాటు చేసి భారీ ర్యాలి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభి షేకం కార్యక్రమ అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన మాటను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు గౌరవ మంత్రి మండలి కి తెలంగాణ ప్రజల తరుపున ముఖ్యంగా చేవెళ్ల నియోజక వర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇందుకు సంపూర్ణంగా సహకరించి ప్రోత్సహించిన జాతీయ నాయకత్వానికి ముఖ్యంగా మాజీ ఏఐసీసీ అధ్యక్షులు తమ ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, మొయినాబాద్ మండల అధ్యక్షులు మాణయ్యా , మాజీ జడ్ పి టీ సి లు ,ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు అన్ని సంఘాల నాయకులు కార్యకర్తలు , మాజీ సర్పంచ్లు , మాజీ ఎం పి టి సి లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులు బాగా చదవాలి..ఉన్నతంగా ఎదగాలి

**-సిఐ నరసింహారావు**

**-ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్**




యాచారం, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):

నిరంతర పట్టుదల, సాధనతో ప్రణాళిక బద్ధంగా చదవడం వల్ల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించగలుగుతారని నిర్దేశించుకున్న లక్ష్యసాధనకు కార్యోన్ముఖులు కావాలని సిఐ నరసింహారావు అన్నారు. బుధవారం మాల్ జడ్పీ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు చెల్లం పాండురంగారావు ఫౌండేషన్ పిఆర్ఆర్ ఆధ్వర్యంలో సిఐ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు. ఉన్నత లక్ష్యంతో చదివితే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని బాగా చదివి ఉన్నతంగా ఎదగాలన్నారు. అనంతరం చెల్లం పాండురంగారావు మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలంటే విద్య ఒక్కటే ఏకైక మార్గమని దానిని సాధించాలంటే ప్రతి విద్యార్థి ఏకాగ్రతగా చదవాలని విద్యార్థులు సూచించారు. సామాజిక గీతాలు పాడి విద్యార్థులను ఉపాధ్యాయులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో హెచ్ఎం టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిల్డర్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి

ఎల్బీనగర్ లో సెల్లార్ కూలిపడి ముగ్గురు కూలీలు మరణించి, ఒకరు తీవ్రంగా గాయపడిన ఘటనలో స్థల యజమాని, బిల్డర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులు, జిహెచ్ఎంసి అధికారులను మధుయాష్కీ గౌడ్ ఆదేశించారు. సెల్లార్ కూలి ముగ్గురు కూలీలు మరణించిన వార్త తెలిసి ద్రిగ్భాంతికి గురయ్యారు. ఢిల్లీలో ఉన్న ఆయన జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్, పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఇష్టం వచ్చినట్లుగా సెల్లార్ లు తవ్వి కూలీల జీవితాలతో చలగాటమాడుతారా నిబంధనలు, ముందస్తు రక్షణ చర్యలు చేపట్టకుండా సెల్లార్ తవ్వకాలకు ఎలా అనుమతిస్తారని అధికారులను ప్రశ్నించారు. కనీస పర్యవేక్షణ ఉండదా ప్రశ్నించారు. అడ్డగోలుగా తవ్వకాలు చేపడుతుంటే మైనింగ్ విభాగం అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ముగ్గురు మరణానికి, ఒక వ్యక్తి గాయపడడానికి కారణమైన స్థల యజమానులు, బిల్డర్ పై క్రిమినల్ కేసులు పెట్టి కఠిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అసలు ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఇలా నిబంధనలు పాటించకుండా, ముందస్తు రక్షణ చర్యలు లేకుండా ఎక్కడెక్కడ సెల్లార్ లు తొవ్వుతున్నారో వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరుగకకంటే ముందే.. నిబంధన ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టే నిర్మాణదారులపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఎల్బీనగర్ ఘటనలో మృతి చెందిన వీరయ్య, వాసు, రాములు కుటుంబాలకు సానుభూతి తెలిపారు. వారికి న్యాయం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లా మంత్రితో పాటు కలెక్టర్ ఇతర ఉన్నత




అధికారులతో మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు. కాగా మధుయాష్కీ సూచనల మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు, టిపిసిసి ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దాము మహేందర్ యాదవ్, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, ఆల వెంకటరెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలలో పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బిక్షపతిని పరామర్శించి.. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించడం జరిగింది. బాధిత కుటుంబాలకు అన్ని విధాల సహకారం అందించేలా అధికారులతోనూ మాట్లాడడం జరిగింది. అని అన్నారు

# మిట్టబాస్పల్లిలో విద్యుత్ ఓల్టేజితో ఇబ్బందులు

**-విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏఈ ని కలిసిన గ్రామస్తులు**

**-వారంలో పరిష్కరిస్తా అంటూ హామీ**



తాండూర్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి :-

తాండూర్ మండలం మిట్టబాస్పల్లి గ్రామంలో విద్యుత్ ఓల్టేజ్ సమస్యతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తాంద్ర మండల విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏఈ రఘువీరా రెడ్డిని గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం గ్రామంలోని ఇండ్లలో విద్యుత్ సరఫరాలో తీవ్రమైన అంతరాయం కలుగుతుందని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఇట్టి విషయంపై తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి విద్యుత్ శాఖ ఆదేశించడంతో లోపలికి సమస్య పరిష్కరించినందుకు తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు చెప్పారు. లో ఓల్టేజి సమస్యను పరిష్కరించేందుకు అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యుత్ శాఖ అధికారులను కలిసిన వారిలో గ్రామ పెద్దలు మల్లప్ప , చిన్న నర్సిములు, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కే జగదీష్, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**దోమ ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి) :**

మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి చొరవతో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే ఆనంద్ మరియు కార్యకర్తల సమక్షంలో మోత్కూర్ గ్రామ వాసి అయిన కె వెంకటలక్ష్మి భర్త లక్ష్మయ్య కు 51 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి సహాయనిది అనేది పేదలకు క్లిష్ట పరిస్థితుల్లో అండగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్,కాంగ్రెస్ నాయకులు షబ్బీర్ చంద్రకాంత్,ఎడ్ల రాములు,ఎర్ర సారంగి,పిఏసియస్ డైరెక్టర్ బ్యాగరీ శ్రీనివాస్,రాంచంద్రయ్య గౌడ్,గుండుమల్ల మొగులయ్య,రాఘవేందర్,నరేష్,మొగులయ్య,ఎర్ర ఇస్వయ్య,బైండ్ల తిరుమలయ్య,బైండ్ల చంద్రయ్య,బంక శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మీర్ మెహమూద్ అలి



**పరిగి, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):**



పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల ఆద్వర్యంలో పరిగి పట్టణము లో బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మెహమూద్ అలి సాయంత్రం హైదరాబాద్ లోని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో కలిసి పూలమాలతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పరిగి పట్టణము లో మాజీ ఎమ్మెల్యే నివాసంలో పరిగి మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సమీర్, నయీం బాయ్, ఇసామ్ భాయ్ పాల్గొన్నారు.

## నేరాలను అరి కట్టేందుకు అడుగులు వేస్తున్న పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్

**- సీసీ కెమెరాలు అమర్చుకోవడానికి ఆసక్తి చూపిన గ్రామస్థులు**

**- గ్రామ రక్షణ కోసం నేను సైతం అంటూ ముందుకు వచ్చిన యువకులు**



**పరిగి, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):**

పరిగి పట్టణంతో పాటు మండలంలోని గ్రామాలలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నందున బుధవారం పరిగి మండలం రాపోలు గ్రామంలో అంబేద్కర్ ప్రధాన కూడలి దగ్గర గ్రామస్థులకు పరిగి ఎస్ఐ పోలీస్ సంతోష్ కుమార్ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో రోజురోజుకు నేరాలు పెరుగుతున్నాయని ఎక్కువగా దొంగతనాలు చాలా రోజులుగా ఇండ్లలలో ఎవరు లేని వాటిని టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటి దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, గ్రామంలో ప్రధాన చౌరస్తాలలో గ్రామం శివారులో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీనివలన దొంగతనాలు చేసేవారు అక్రమాలకు పాల్పడేవారిని పోలీసులు తేలికగా పట్టుకోవడంలో పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా ప్రస్తుతం ప్రతి ఒక్కరు స్మార్ట్ ఫోన్లు మొబైల్స్ వాడుతున్నందున వారిని టార్గెట్ చేసి సైబర్ క్రైమ్ నేరస్తులు అనవసరమైన లింకులు పెట్టి ఓటిపిల పేరుతో ఫోన్లు చేసి మెసేజ్లు పంపి డబ్బులు దండుకోవడానికి ట్రాప్ చేస్తారని, వీటి పట్ల కూడా చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. ఎస్ఐ సంతోష్ కుమార్ ఇచ్చిన సూచనలను ప్రజలు స్పందించి మేము సైతం అంటూ ముందుకు వచ్చారు. యువజన నాయకులు దుకాణం దారుల యజమానులు సామాన్యులు గ్రామ పెద్దలు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలకు తమ వంతు ఆర్థికంగా సహాయం అందిస్తామని తెలిపారు. గ్రామం సురక్షితముగా వుండడానికి పెద్ద సంఖ్యలో స్పందించడం జరిగిందని, ఇదేవిధంగా అన్ని గ్రామాలలో కూడా ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎదురు చూడకుండ ఎవరికివారు స్వచ్ఛందంగా ముందుకొచ్చి నేను సైతం అంటూ గ్రామం రక్షణ కోసం ముందుకొచ్చి మన సమాజాన్ని కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరు పాత్ర ఉండాలని ఎస్ ఐ సంతోష్ కుమార్ అన్నారు. అదేవిధంగా గ్రామ ప్రజలందరికీ స్పందించి ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్, నరసింహారెడ్డి, రాకేష్, మాణిక్యం, మాజీ సర్పంచ్ జంగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

**-రైతు భరోసాపై అర్ధగంటలో మాట మార్చిన ముఖ్యమంత్రి**

**-ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**

**-కోస్గిలో నిర్వహించే రైతు నిరసన దీక్షను విజయవంతం చేయండి**

**-వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి**

**-చట్టబద్ధత కల్పించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి**

**-ప్రభుత్వం రైతు భరోసా ఆరుసార్లు హామీ ఇచ్చి నెరవేర్చలేదు**

**-మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి**



**కొడంగ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి న్యూస్ :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు, కోడంగల్ లోని ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తుందని జనవరి 26 భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చిన రోజునే కోస్గిలో బహిరంగ సభ నిర్వహించి నాలుగు పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తామని చెప్పడంతో పాటు రైతు భరోసా రాత్రి 12 గంటలకు రైతుల ఖాతాలో జమ అయితాయని అర్ధగంటలోనే మార్చి 31 వరకు రైతులకు రైతు భరోసా అందిస్తామని ప్రకటించడం రాష్ట్ర ముఖ్యమంత్రి మాట మార్చడం చూస్తుంటే ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కి ఏ విధమైన ప్రేమ ఉందో అర్థం అవుతుంది అన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఎన్ని నిధులు ఉన్నాయో బడ్జెట్ పై అవగాహన లేదని అవగాహన చేసుకుని ప్రజలకు చెపితే బాగుంటుందని హితవు పలికారు, ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఆరుసార్లు రైతు భరోసా పై మాట తప్పారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతు ఖాతాలో రైతు భరోసా వెయ్యాలని డిమాండ్ చేస్తున్నామన్నారు, రైతు రుణమాఫీ 40 శాతం మంది రైతులకు మాఫీ కాలేదన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడంగల్ నియోజకవర్గం లో రైతు రుణమాఫీ 50 శాతం దాటలేదన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో నైన రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ తో పాటు రైతు భరోసా అందివాలన్నారు, బీసీ రిజర్వేషన్ 42 శాతం అసెంబ్లీలో తీర్మానం పెట్టి కేంద్రానికి పంపుతామంటే కుదరదని బీసీ రిజర్వేషన్ పై అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించి అమలుకు కృషి చేయాలన్నారు, గత ప్రభుత్వం బిసి జనాభా 61 శాతం ఉందని చెబితే కాంగ్రెస్ ప్రభుత్వం 56 శాతం బీసీలు ఉన్నట్లు చెబుతున్నారని మిగతా 5 శాతం బీసీలు ఎటు పోయారో చెప్పాలన్నారు, భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేదని చారిత్రాత్మక నిర్ణయమని గోప్పలు చెప్పుకోవడం విడురంగా ఉందన్నారు, స్థానిక ఎన్నికలు పెట్టేముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత కల్పించాలన్నారు, రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, 4000 రూపాయలకు పెన్షన్, తులం బంగారం ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలన్నారు, గత ప్రభుత్వాలు ఎన్నికలను సంవత్సరం వరకు నిర్వహించకుండా ఈ ప్రభుత్వాలు కూడా లేవన్నారు, ఎన్నికలు నిర్వహించకపోవడంతోనే గ్రామ పంచాయతీలకు నిధులు రావడంలేదని అన్నారు, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు, ఈనెల 10వ తేదీన కోస్గిలో నిర్వహించే రైతు నిరసన దీక్ష బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని మహిళలు, రైతులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోట్ల మహిపాల్. కొడంగల్ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి. సీనియర్ అడ్వకేట్ మధుసూదన్ రెడ్డి. మాజీ వైస్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి. మాజీ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బీములు. మాజీ పిఎస్ సిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి. బిఆర్ఎస్ బోంరాస్ పేట్ మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి. మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కృష్ణ. తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్. డాక్టర్ నవాజ్. మాజీ సర్పంచ్ రమేష్ బాబు. తలారి వెంకట్. తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-చారిత్రాత్మక ఘట్టానికి వేదికైనా అసెంబ్లీ**

**-బషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలల్ నర్సింలు గౌడ్**

**బషీరాబాద్ జనవరి 5 ప్రజా జ్యోతి**

కుల గణనతో బీసీలకు సంపూర్ణ న్యాయం బీసీల హక్కుల సాధనలో బలహీన వర్గాల ముఖ్య మంత్రిగా, రేవంత్ రెడ్డి పేరు చరిత్రలో నిలుస్తుంది బషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలల్ నరసింహులు గౌడ్ అన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలో బుధవారం రోజు అంబేద్కర్ బొమ్మ దగ్గర సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ ఈ సందర్భంలో మండల పార్టీ అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం దేశ బిసి కుల గణనకు మరింత బలం చేకూరుస్తుంది షెడ్యూల్ క్యాస్ట్ కు సంబంధించి కూడా వర్గీకరణ చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం మరో చారిత్రక నిర్ణయం ప్రతిపక్షాల పొంతన లేని మాటలు కుల గణనపై అనవసర రాద్ధాంతాలు రాష్ట్రానికి కీడు చేస్తాయి తప్ప న్యాయం చేయలేవు పూర్తి పారదర్శకంగా సమయం వెచ్చించి కులగనన జరిగింది రాష్ట్రంలో ఉన్న బలహీన వర్గాల వారు బాగుపడడం జీర్ణించుకోలేని కొన్ని ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన వర్గాలు మన బలహీన వర్గాలతో మన అవకాశాలకు గండి కొట్టాలని చూస్తున్నాయి బీసీలందరూ ఈ



విషయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఎవరు ద్రోహులో ఆలోచించి తిప్పికొడుతూ జాగ్రత్తగా ఉండాలి రాబోయే భవిష్యత్తు బలహీన వర్గాలకు శుభ పరిణామంగా మారిపోతుంది సామాజిక న్యాయం, సమపాలన తెలంగాణ ప్రజలకు అందాలని ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ చారిత్రక నిర్ణయం తీసుకుని తెలంగాణ నుంచి బలహీన వర్గాలకు రిజర్వేషన్లను జనాభా ప్రతిపాదికను పెంచుటకు గొప్ప నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వానికి బలహీన వర్గాల పక్షాన ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ ఠాకూర్, నరేష్ చౌహాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్, నరేష్ మునీర్, సత్యం సార్, సిద్దు అనిల్ కుమార్ గౌడ్, మాణిక్ రావ్, శ్రీనివాస్, సాయిలు గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అంత్యక్రియల కోసం ఐదు వేల ఆర్థిక సహాయం



**తాండూర్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి:-**

తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన పోత్రెడ్డిపల్లి లక్ష్మి అనే మహిళా అనారోగ్యం కారణంగా మృతిచెందారు. ఇట్టి విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న తాండూర్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ బీ.సి సెల్ అధ్యక్షుడు ఆర్.సి గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి తనవంతుగా రూ 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్సీ గౌడ్ యువసేన సభ్యులు మాట్లాడుతూ ఆర్సీ గౌడ్ అందుబాటులో లేకపోవడంతో ఆర్.సీ గౌడ్ యువసేన సభ్యుల ద్వారా మృతురాలి అంత్యక్రియలకు కోసం రూ 5000 రూపాయల సహాయం అందించడం అభినందనీయమన్నారు. ఇట్టి కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ పెద్దలు బోయిని నర్సిములు, వడ్ల మల్లేశం, ఎం. నర్సిములు, యువ నాయకులు ఆర్.సీ గౌడ్ యువసేన సభ్యులు బంధువులు కుటుంబ సభ్యులు ఉన్నారు.

# అభివృద్ధిలో దూసుకెళుతున్న ప్రభుత్వం



**-టేకులపల్లి లో సీసీ రోడ్లు ప్రారంభించిన మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజోద్దీన్**

**మోమిన్ పెట్ ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)**

అభివృద్ధి దిశలో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కి కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజోద్దీన్ పేర్కొన్నారు బుధవారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వర్కింగ్ ప్రెసిడెంట్ సిరా జుద్దీన్ ప్రారంభించారు ఈ సందర్భంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినంక మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం ఉచిత కరెంటు 500 కే వంట గ్యాస్ రైతు భరోసా ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు మేనిఫెస్టో ఇచ్చిన హామీ లను నెరవేర్చడానికి కృషి చేస్తుందని అన్నారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వమే నని ఆయన కొనియాడారు అనేక రకాల అభివృద్ధి కి కృషి చేస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సోమారపు రవి మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మహేందర్ టేకులపల్లి గ్రామం మాజీ సర్పంచ్ పరమయ్య బిల్య నాయక్ పాండు శ్రీకాంత్ సుద్దోడ్క తాండ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరయ్యేలా చర్యలు

**- వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**




**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి05(ప్రజా జ్యోతి):**

అర్హులైన ప్రతి పేదవాడికి ఇండ్లు మంజూరు అయ్యేలా చర్యలు చేపడుతామని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. బుధవారం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విధి



విధానాలపై హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.గౌతం చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ లు, హౌసింగ్, ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్ లకు పలు సూచనలు సలహాలు చేశారు. హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.గౌతం వికారాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా పాలనలో భాగంగా 2,57,664 ఇండ్ల కొరకు దరఖాస్తులు వచ్చాయని, 2,46,479 దరాఖాస్తులను పరిశీలనకై చర్యలు తీసుకోవడం జరిగిందని, సర్వే పనులు పూర్తి దశకు చేరుకున్నాయని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలకు మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో ఏమైనా తప్పులు దొర్లినట్లయితే తిరిగి పరిశీలిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ సుధీర్, హౌసింగ్ పిడి ఎ.కృష్ణయ్య, డిఇ , ఏఇ లు పాల్గొన్నారు.

# గ్రామాలలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**-ఎం పి డి ఒ విజయ లక్ష్మి**

**మో మి స్ పెట్ ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి )**



గ్రామాలలో ప్రజలకు నీటి సమస్య లు తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు చూసుకునే బాధ్యత గ్రామ అధికారులపై ఉం టుందనీ ఎంపిడిఓ విజయలక్ష్మీ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చేది వేసవికాలం ఎండలు ఎక్కువ కావడంతో గ్రామాలలో నీటి సమస్యలు తలెత్తుతాయి కాబట్టి గ్రామ కార్యదర్శులు గ్రామాలలో నీటి సమస్యలను తలెత్తకుండా చూసుకునే బాధ్యత గ్రామ కార్యదర్శులపై ఉంటుందని సూచించారు మిషన్ భగీరథ అధికారు లు గ్రామాలలో ఎక్కడ నీటి సమస్యను తగలకుండా చూసుకునే బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుందని ఆమె అన్నారు సరిగా ఉన్నాయా లేవా అని చూసుకుని బాధ్యత ఏ వార్డుకు ఏ కాలనీకి నీళ్లు వస్తున్నాయా లేవా చూసుకునే బాధ్యత ఉంటుందని ఆమె అన్నారు గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అన్నారు ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని అధికారులు సక్రమంగా పనిచేయాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ యాదగిరి అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి



బషీరాబాద్ జనవరి 5 ప్రజా జ్యోతి

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని బషీరాబాద్ మండలం బాబు నాయక్ తండ నాయకులు సూర్య, మాణిక్ రాజు చందర్ నాయక్ అన్నారు ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ బంజారా ఆరాధ్య దైవం గురువు సంఘసంస్కర్త సంత సేవాలాల్ మహారాజ్ ఈనెల 15న జయంతిని తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి సెలవుదినంగా ప్రకటించాలి అన్నారు .

## జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కళాబృందం వారికే అవగాహన సదస్సు

-మోమిన్ పేట్ ఎస్సై అరవింద్

మోమిన్ పేట ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)



మోమిన్ పేట్ పి ఎస్ పరిధిలోని హిజ్రా చిటంపల్లి గ్రామంలో వికారాబాద్ జిల్లా పోలీసు ఎస్.పి ఆదేశాల పైన వికారాబాద్ జిల్లా పోలీసు కళాబృందం వారిచే అవగాహన సదస్సు నిర్వహించనైనది. పోలీసు కళాబృందం వారిచే సైబర్ నేరాలపైన, బాల్య వివాహాల పైన, రోడ్డు ప్రమాదాల పైన, సీసీ కెమెరాల పైన, మూఢనమ్మకాల పైన పాటల రూపంలో అవగాహన నిర్వహించినారు. మరియు ఆడవారైనా మగవారైనా ఆత్మహత్యలు చేసుకోకూడదని తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మోమిన్ పెట్ ఎస్సై అరవింద్ మాట్లాడినారు, మరియు ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు అశోక్ ఇన్చార్జ్ హనుమంతు, ఆంజనేయులు, యాదయ్య వెంకటేష్, ప్రదీప్, మరియు మూమెంట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏ ఎస్ ఐ పుండరీకము హెడ్ కానిస్టేబుల్ బలరాం, కానిస్టేబుల్స్ మహేందర్ సాయికుమార్, గ్రామ ప్రజలు గ్రామ మాజీ సర్పంచ్ కాశీరాం, ఉప సర్పంచ్ సీతారాం మరియు యువజన నాయకుడు సుభాష్, తాండవాసులు గ్రామ ప్రజలు మహిళలు యువకులు పెద్దలు హాజరైనారు

## బస్ డిపో ఏర్పాటు చేయాలని వినతి

నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి),ఫిబ్రవరి5(ప్రజాజ్యోతి):



ఎల్లారెడ్డి పట్టణంలో బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు బుధవారం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రం అందజేశారు.మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే తన నియోజకవర్గ ప్రజలు గత 40 ఏళ్లుగా సరైన రవాణాసౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బస్ డిపో ఏర్పాటు చేయడంతోపాటు మారుమూల గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించాలని మంత్రిని కోరారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

-సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన యాలాల మండల కాంగ్రెస్ నేతలు సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని

యాలాల్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి



యలాల్ మండల దేవనూర్ గ్రామ మాజీ సీనియర్ నాయకుడు కాశీం అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రంలో తాండూర్ నియోజకవర్గం సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మనో హర్ రెడ్డి చిత్ర పటాలకు పాలా భిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యాలాల మండల కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ.. దేశచరిత్రలో దశాబ్దాల నాటి సమస్యకు పరిష్కారం చూపిన పార్టీగా కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలిచిపోయిందన్నారు.బడుగు బలహీన వర్గాలకు మంచి చేయాలనే ఉద్దేశం లేని విపక్షాలు విమర్శలు చేస్తున్నాయని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరంగా 42% సీట్లు కేటాయించడం జరుగుతుందని ప్రకటించడం సంతోషంగా ఉందని తెలిపారు.విమర్శలు చేసే ప్రతి పక్ష నాయకులు తమ పార్టీ పరంగా బి.సిలకు ఎంత శాతం సీట్లు కేటాయిస్తారని వివరణ ఇవ్వాలని..ప్రతిపక్ష నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా అనుకున్న విధంగా ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేయడం జరిగిందని అన్నారు .కుల గణన సర్వే తో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు సులభంగా ఉంటుందని అన్నారు. తాండూరు నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మాండంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని చెప్పారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రతి పని పారదర్శకంగా ఆర్థిక శాఖ ఆమోదం పొందిన తర్వాతే ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఫేక్ జీవో కాఫీలతో ప్రజలను మోసం చేసే నాయకులకు ఇంకా తాండూరు రాజకీయాల్లో స్థానం లేదని అన్నారు.నిత్యం జనాలకు అందుబాటులో ఉండే మనోహర్ రెడ్డి నాయకత్వంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యాలాల మండల కాంగ్రెస్ పార్టీ నేతలు, సీనియర్ నాయకులు , ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నాయకులు , మాజీ సర్పంచ్ లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్, జూనియర్ నాయకులు, బిసి సంఘం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమామహేశ్వర డిగ్రీ కళాశాలలో విజయవంతమైన జాబ్ మేళా

-కళాశాల ప్రిన్సిపాల్ రవిపరంగి

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి)



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని బల్మూరు మండలం కొండనాగుల గ్రామం లో ఉన్న శ్రీ ఉమామహేశ్వర డిగ్రీ కళాశాల లో బుధవారం ఫాక్స్ కాన్ కంపెనీ హైదరాబాద్ మరియు టి ఎస్ కే సి సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించగా, ఈ జాబ్ మేళాలో రెండు వందల మంది జాబ్ మేళాలో పాల్గొనగా అందులో 156 మంది ఉద్యోగమునకు అర్హత సాధించగా అందులో పురుషులు71 మంది ఉండగా మహిళలు 85 మంది అర్హత సాధించారని కొండా నాగుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవి ఫిరంగి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో కంపెనీలతో ఉమామహేశ్వర డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా తమ ప్రయత్నాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అదేవిధంగా ఈ ప్రాంతా నిరుద్యోగులకు కంపెనీల యాజమాన్యాలతో వారిదిగా ఉంటూ ఈ ప్రాంతానిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తమ అభిమతం ప్రిన్సిపాల్ రవిపరంగి వ్యాఖ్యానించారు. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి విజయవంత కావడానికి సహకరించిన కళాశాల ఆధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బందికి టి ఎస్ కే సి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు కొండనాగుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి తెలిపారు. నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో సిబ్బంది నిరుద్యోగులు కంపెనీ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు

## డి.నారాయణను సన్మానించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి



వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి):

బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షునిగా రెండవ పర్యాయం నియమితులైన డి.నారాయణ ను మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో కొమ్ము చెన్నకేశవులు మాదిగ,ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు.గంధం గట్టయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అనుబంధ సంఘాల సమన్వయకర్త.మీసాల నాగరాజు, మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి.విష్ణు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుట్ ఫైనాన్స్ కార్యాలయం ప్రారంభోత్సవం

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి):



జిల్లా కేంద్రంలో వల్లభ్ నగర్ 33 వ వార్డులో ముత్తూట్ ఫైనాన్స్ నూతన కార్యాలయన్ని బిల్డింగ్ ఓనర్ కొండ జగన్మోహన్ రెడ్డి దంపతులు,మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ చేతుల మీదుగా ప్రారంభించారు.వనపర్తి ప్రజలకు విశేషమైన సేవలు గోల్డ్ లోన్లు ఇచ్చి సేవ చేయడానికి విచ్చేసిన ముత్తూట్ ఫైనాన్స్ కార్యాలయం మా ప్రాంతానికి రావడం వనపర్తి అభివృద్ధికి దోహదపడుతుందని,ప్రజలకు మరింత సేవలు అందించాలని కార్యక్రమం ఉద్దేశించి ప్రసంగించారు.కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది కొండా రాజేశ్వర్ రెడ్డి, కొండా శ్రీను, సూర్య, శ్రీను, దండు శీను, బ్యాంక్ యజమాన్యం కస్టమర్స్ పాల్గొన్నారు.

# విద్య బోధించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి

**-గణేష్ సింగ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు**

(ప్రజా జ్యోతి) ప్రతినిధి/ఫిబ్రవరి/5/2025







కృష్ణ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల మురహరిదొడ్డిను, గుడెబల్లూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ ఆకస్మికంగా పర్యవేక్షించారు. భాగంగా 4వ తరగతి తెలుగు భోదిస్తున్న తరగతిని చూసి పరిశీలించారు.ఇందులో నేను గోదావరి అనే పాఠమును విని పిల్లలతో ఇంటరాక్ట్ అయి వారితో బోర్డుపై రాసిన పదాలను అడిగి సమాధానాలను రాబట్టి సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాల ఉపాధ్యాయులకు చేసిన సూచనలు, ప్రతి ఉపాధ్యాయుడు సబ్జెక్టుల వారీగా 40 రోజుల యాక్షన్ ప్లాన్ ను ఉంచుకోవాలి. విద్యార్థులు రోజు తెలుగులో ఒకటి లేదా రెండు పేరా గ్రాఫ్ లు ఇంటిదగ్గర నేర్చుకోవాలి.బేస్ లైన్ మరియు మిడ్ లైన్ మార్కులను ఆన్లైన్ లో నమోదు చేయండి. 40 రోజుల యాక్షన్ ప్లాన్ ఆధారంగా రెండవ 45 నిమిషాలు అమలు చేయండి. టీచింగ్ డైరీని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తప్పనిసరిగా వ్రాయాలి, ఖచ్చితంగా వర్క్ షీట్స్ ను విద్యార్థులతో పూర్తి చేయించాలి. తరగతి గది బోధన సమయంలో టిఎల్ ఎమ్, ను ఉపయోగించాలి. ఒక పీరియడ్ తప్పకుండా గ్రంథాలయానికి కేటాయించాలి. అదేవిధంగా వంటగది,మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి వారికి సూచనలు చేయడం జరిగింది, అని అన్నారు, ఇట్టి సమావేశంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న ఉపాధ్యాయులు, యంఆర్.అజయ్,కుమారి ఆకాంక్ష, తదితరులు పాల్గొన్నారు.

# కులగనన నివేదికతో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యం



**-మఖ్తల్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):

సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కులగణన రిజర్వేషన్ల అంశంపై చర్చ సందర్భంగా మఖ్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి బీసీ కులగణనకు బలపరిచిన సందర్భంగా మఖ్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే హర్షం వ్యక్తపరచడం జరిగింది. బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజా ప్రభుత్వము తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తపరుస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ప్రజా ప్రభుత్వానికి పెద్ద ఎత్తున జేజేలు పలుకుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలియజేస్తూ బాణాల సంచా కాల్చి మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. అత్యంత ప్రాధాన్యం ఉన్న కులగనన సర్వేను మరింత పకడ్బందీగా నిర్వహించడమే కాకుండా



అసెంబ్లీలో ప్రవేశపెట్టి దానికి అధికారిక ముద్ర కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. కుల గణన%ఽ% ఎస్సీ వర్గీకరణ సర్వేతో రాష్ట్రంలోని అన్ని కులాలకు ఎంత మేరకు ప్రాధాన్యం ఉందో అందరికీ తెలియజేశారని ఈ సందర్భంగా అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం కల్పించే దిశగా ఈ నివేదిక దోహద పడుతుందని అన్నారు. 2011 జనాభా లెక్కలు తప్ప మిగతా ఇలాంటి సర్వేకు అధికారికముద్రలేదని.. సీఎం రేవంత్ రెడ్డి గారు చేపట్టిన కులగన సర్వేకు మాత్రమే అధికారికమైనదని దీనికి ప్రజా ప్రభుత్వ ఆమోదముద్ర ఉందని అన్నారు. దేశంలోనే కుల గణన సర్వే ను చేపట్టి.. దానిని అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదముద్ర వేయించిన తొలి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని.. తొలి సీఎం రేవంత్ రెడ్డి అని ఆయన చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. భవిష్యత్తులో కులగనన సర్వే విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక బెంచ్ మార్కుగా మిగతా అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ

నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి5(ప్రజాజ్యోతి):



నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ను బుధవారం జిల్లా ఎస్పీ సింధు శర్మ సందర్శించి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిసరాలు, స్థితిగతులు గురించి డిఎస్పీ శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలతో స్నేహ భావంతో మెలగాలని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు మండల స్థాయిలో సమస్యలు పరిష్కరించేలా చూడాలన్నారు.ఈ సందర్భంగా జాతీయ రహదారి నిర్మాణ పనులలో భాగంగా పోలీస్ స్టేషన్ రహదారికి 10 అడుగుల దిగువకు పడిపోయినట్లు గుర్తించిన జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగి పరిసరాలను పరిశీలించారు అలాగే పోలీస్ స్టేషన్ లోపలికి వాహనాలు వెళ్లడానికి ఇబ్బందులు ఏర్పడడంతో ఈషాన్య మూల నుంచి రోడ్డును ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై మల్లారెడ్డికి సూచించారు.ఎస్పీ వెంట సిఐ రవీందర్ నాయక్,ఎస్సై మల్లారెడ్డి ఉన్నారు.

# వేరుశనగ రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

**-మార్కెట్ యార్డును కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 05(ప్రజా జ్యోతి):

జిల్లాలో వేరుశనగ రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చెప్పారు.బుధవారం చిట్యాల సమీపంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డును కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.మార్కెట్ యార్డుకు నిత్యం ఎంతమంది రైతులు వేరుశనగ పంటను తీసుకొస్తున్నారు, వారికి ఏ విధమైన ధర లభిస్తుందని మార్కెటింగ్ అధికారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ వేరుశనగ అమ్మకంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగారు. రైతులు బదులిస్తూ వాతావరణం అనుకూలించక ఈ ఏడాది వేరుశనగ నాణ్యత లోపించిందని బదులిచారు. అంతేకాకుండా తమకు మంచి ధర దక్కడం లేదని, తమ పంటకు మంచి ధర కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గత ఏడాది వనపర్తి మార్కెట్ యార్డులో వేరుశనగకు మంచి ధర లభించిందని, అదే మాదిరి ఈ ఏడాది కూడా మంచి ధరకు కొనుగోలు చేస్తే తమకు మేలు జరుగుతుందని రైతులు కలెక్టర్ కు విన్నవించారు.కలెక్టర్ స్పందిస్తూ వేరుశనగ రైతుల ఇబ్బందులను, వారికి మంచి ధర కల్పించే అంశంపై ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు.వనపర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, ఇతర అధికారులు, రైతులు, ట్రేడర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## వట్టెం వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అనంత నర్సింహారెడ్డి



నాగర్ కర్నూల్,ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి

బిజినపల్లి మండల పరిధిలోని వట్టెం వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం స్వామివారి నిత్యారాధన బలిహోమం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ బార్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు అనంత నర్సింహారెడ్డి పెళ్లి రోజు సందర్భంగా గోపూజ,ఆయుష్ హోమం,నిర్వహించారు.అనంతరం అనంత నరసింహారెడ్డి మాట్లాడుతూ తమకుల దైవమైన వెంకటేశ్వర స్వామిని ప్రతి సంవత్సరం దర్శించుకుంటానని వట్టెం ఎంతో మహిమాన్వితగల క్షేత్రమని కోరిన కోరికలు తీర్చే స్వామిగా విరజిల్లుతున్నారని, ప్రజలు భక్తులు పండుగప్పుడే కాకుండా పెళ్లిరోజు, పుట్టినరోజు దర్శిస్తున్నారని.నిత్యం అర్చన కార్యక్రమాలు శాస్త్రోక్తంగా ప్రధాన ఆచార్యులు ప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో దేవస్థానం అర్చక బృందం నిర్వహిస్తున్నారని అన్నారు.ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తల మండలి అధ్యక్షుడు సందడి ప్రతాపరెడ్డి అనంత నర్సింహారెడ్డి దంపతులను పూలమాలలతో సత్కరించారు

## పురపాలికలో సోమ, గురువారాల్లో రెవెన్యూ మేళా

- పన్నుల చెల్లింపు ఇతర సమస్యల పరిష్కారానికి నూతన శ్రీకారం
- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

వనపర్తి, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి): 



జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, రివిజన్ పిటిషన్స్ సహా ఇతర సమస్యల పరిష్కారానికి సోమ, గురువారాల్లో రెవెన్యూ మేళా నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ మేళా ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, ఇతర సమస్యలకు పరిష్కారం పొందవచ్చని చెప్పారు. ఈ మేళా ద్వారా ప్రజలు ఎవరైనా రివిజన్ పిటిషన్స్ ఉంటే కూడా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ప్రాపర్టీ పేరు మార్పు గాని, మ్యూటేషన్ సేవలు గాని, ఇంటి నంబర్ కేటాయింపు లేదా మార్పు వంటి మొదలైన సేవలు పొందవచ్చని విజ్ఞప్తి చేశారు. సోమ, గురువారాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మున్సిపాలిటీ కార్యాలయాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇందుకోసం మున్సిపల్ కమిషనర్లు సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు..

## నేడు ఐతోల్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా బంద్

-ఏ డి ఈ ఆపరేషన్స్ శ్రీనివాస్

నాగర్ కర్నూల్,ఫిబ్రవరి 05 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తాడూరు మండలం ఐతోల్ గ్రామంలోని సబ్ స్టేషన్ లో గురువారం మరమత్తుల నిమిత్తం సబ్ స్టేషన్ పరిధిలోని సర్పవాద,పాపగల్,అంతారం, గోవిందాయపల్లి,ఏటిదర్ పల్లి,బాలాన్ పల్లి గ్రామాలలో ఉ. 9:00 గంటల నుండి మ. 3:00 గంటల వరకు విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఏ డి ఈ ఆపరేషన్స్ శ్రీనివాస్, ఏ.ఈ శ్రీరాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

### గంప గోవర్ధన్ జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ



రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)

కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో బుధవారం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యువత నాయకులు మాట్లాడుతూ, గత పదేళ్లలో గంప గోవర్ధన్ పట్టణాభివృద్ధికి చేసిన కృషిని గుర్తుచేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలిచే గంప గోవర్ధన్ ఆరోగ్యంగా ఉంటూ మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన నేతలు పరుశురాం గౌడ్, ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్, శ్రీను, ఆనంద్, సాయిచరణ్, రాజేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి





-నిరుపేదల అభివృద్ధికి కృషి చేయాలి

-సుస్థిర జీవన ప్రమాణాలను పెంపొందించాలి

-తెలంగాణ సెర్ప్ సీఈఓ దివ్య

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 05 ప్రజా జ్యోతి

గ్రామీణ అభివృద్ధి వ్యవస్థను బలోపేతం చేసి,వెనుకబడిన నిరుపేదలను అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు కృషి చేసి పేదల సుస్థిర జీవన ప్రమాణాలను పెంపొందించాలని తెలంగాణ సెర్ప్ సి ఈ ఓ దివ్య అన్నారు.నాగర్ కర్నూల్, నారాయణపేట,ములుగు,కొమరం భీమ్, ఆసిఫాబాద్,ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లు,డీఆర్డిఓ లతో తెలంగాణ సమ్మిళిత జీవనోపాధి కార్యక్రమం (TGILP)అంశంపై బుధవారం తెలంగాణ సెర్ప్ సీఈవో దివ్య వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్,డీఆర్డిఓ తో పాటు అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఈఓ దివ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు జిల్లాలు,ఎనిమిది మండలాల్లో అత్యంత నిరుపేద కుటుంబాలను గుర్తించి వారిని అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల కుటుంబాలను గుర్తించి వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచనున్నట్లు తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలోని అమ్రా బాద్,పదర మండలాలను (TGILP) గుర్తించి నల్లమల అడవి ప్రాంతంలో నివసించే ఆదివాసిల సుస్థిర జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి సహాయ సహకారాలు అందించాలని,అత్యంత నిరుపేదలైన కుటుంబాలకు తప్పనిసరిగా ఆధార్ కార్డు,రేషన్ కార్డు,విద్య,వైద్యం,బ్యాంకింగ్ ఇతర సదుపాయాలను కల్పించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.ప్రతి మండలానికి ఒక కోఆర్డినేటర్ను నియమించి వారి ద్వారా అత్యంత నిరుపేద కుటుంబాలను గుర్తించి వారి జీవన విధానం మెరుగుపరచడానికి కావలసిన మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, సోలార్ విద్యుత్తు,రహదారి,అంగన్వాడీలు, పాఠశాలలు తదితర సదుపాయాలు కల్పించి, వారికీ స్థిర నివాసం చేసుకోవడానికి కావలసిన ఆర్థిక సహాయం బ్యాంకుల ద్వారా అందించి అటవీ ఉత్పత్తులైన తేనె,ఔషధ గుణాలను కలిగిన మొక్కలు,తునికాకు సేకరణ ద్వారా శాశ్వత అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. ఒంటరి మహిళలు,దివ్యాంగులు భూమిలేని నిరుపేదలు,ఇల్లు లేని నిరుపేదలు,వెనుకబడిన తరగతుల షెడ్యూల్ కాస్ట్ షెడ్యూల్ ట్రైబల్ కేటగిరి లకు చెందిన వారిని గుర్తించి వారికి అభివృద్ధి ఫలాలు అందించేటట్లు మహిళా సంఘాల ద్వారా సుస్థిరమైన ఆదాయ వనరులను చేకూర్చే విధంగా జీవనోపాధికి ఉపయోగపడే పనులను సూచించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాలైనా అడవులను సందర్శించి అత్యంత నిరుపేదలైన చెంచుల అభివృద్ధికి తోడ్పడాలని,వారికి కావలసిన మిషన్ భగీరథ తాగునీరు,అంబులెన్స్ లాంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఓ చిన్న ఓబులేసు,డిఆర్డిఓ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ అంజయ్య,డిఎంహెచ్వో స్వరాజ్యలక్ష్మి, డిడబ్ల్యూఓ రాజేశ్వరి పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ధర్నా

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోట్లాది మంది కార్మికులకు సామాజిక భద్రత కల్పిస్తామని చెబుతూ వచ్చిన మోడీ ప్రభుత్వం భద్రత కల్పించకపోగా కార్మిక హక్కులపై దాడులకు పాల్పడుతుందని ఏఐటీయూసీ యూనియన్ జిల్లా కార్యదర్శి టి.నర్సింలు అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అసంఘటిత రంగ కార్మికుల సమస్యపై శ్రామిక సంక్షేమాన్ని విస్మరించిన మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నారాయణపేట జిల్లా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి టి.నర్సింలు మాట్లాడుతూ దేశ సంపద ఉత్పత్తిలో క్రమశక్తిని ధారపోస్తున్న అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోట్లాదిమంది కార్మిక వర్గానికి కేంద్ర బడ్జెట్లో నిరాశను మిగిల్చింది వారికి సామాజిక భద్రత కల్పించే విధంగా ఈఎస్ఐ పిఎఫ్ గ్రాట్యుటీ పథకాలను విస్తరింప చేస్తామని మోడీ పదేపదే చెబుతున్నప్పటికీ వాటిని ఆదుకొనుటకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించలేదు కనీసం వారికి ఉద్యోగ భద్రత కనీస వేతన విధానాన్ని అమలుపరిచే విధంగా చర్యలు లేవు జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కోట్ల మంది గ్రామీణ కార్మికులకు గ్రామీణ అభివృద్ధి పనులను గత బడ్జెట్లో 60 వేల కోట్లు కేటాయించారు ఆ తర్వాత అదనపు నిధులు కేటాయించారు వాస్తవానికి వ్యవసాయ రంగానికి బడ్జెట్ తక్కువనే కేటాయించడం జరిగింది వలసలు తగ్గించడం గ్రామీణ ప్రాంతాల్లో తగినంత ఉపాధి



అవకాశాలను సృష్టించడం ఈ స్కీం లక్ష్యమైనప్పటికీ నిధులను పెంచకపోవడంతో ఉపాధి అంతంతమాత్రంగానే ఉన్నది ప్రధాని నరేంద్ర మోడీ మొదటి నుంచి స్వదేశీ విదేశీ పెట్టుబడిదారులను గత పది సంవత్సరాలుగా అనేక రాయితీలు ఇస్తూ వస్తున్న సంగతి తెలిసిందే ఈ బడ్జెట్ లో కూడా కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహించే విధంగా కార్పొరేట్లకు అనేక సౌకర్యాలు కల్పిస్తూ సబ్సిడీలు ఇస్తూ కార్మిక కర్షకులకు ఏమాత్రము బడ్జెట్ కేటాయించకపోవడం చాలా దారుణమైన విషయము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీసీ నాయకులు శివయ్య మణెమ్మ చంద్రమ్మ మల్లమ్మ కేశవ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం

**-వేసవికాలంలో విద్యుత్ కి అంతరాయం లేకుండా ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలి**

**-ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 5( ప్రజా జ్యోతి ప్రతినిధి)



అచ్చంపేట డివిజన్ లోని విద్యుత్ సరఫరా నూతన సబ్ స్టేషన్, అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో బుధవారం అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విద్యుత్ ఉన్నత అధికారులతో రివ్యూమీటింగ్ అధికారులతో నిర్వహించారు. సమీక్ష సమావేశంలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గంలో ఎక్కడ కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగాత్వరలో అచ్చంపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేయబోయే నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయడంతో పాటు ఏర్పాటు చేయబోయే సబ్ స్టేషన్ లకు స్థల పరిశీలనను కూడా త్వరగా కంప్లీట్ చేయాలని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఈ, ఏడి ఈ, ఏఈ లు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

**-ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి**

సిద్ధిపేట ప్రజాజ్యోతి :




ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని ఎమ్మెల్సీ కూర ప్రభుత్వం రెడ్డి కోరారు శాసనమండలిలోకి కార్పొరేట్ శక్తులు సభ్యులుగా వెళితే ప్రభుత్వ ఉపాధ్యాయుల మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి మాట్లాడారు. టీఎస్ యుటిఎఫ్, టీఎస్ ఎస్ టి యు, తెలంగాణ ప్రాంత పిఆర్టియు జేఏసీల తో పాటు జూనియర్, డిగ్రీ యూనివర్సిటీల అధ్యాపకుల మద్దతు తమకే ఉందని ఆయన అన్నారు. స్వతంత్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి దిగిన కొంతమంది కార్పొరేట్ శక్తులు డబ్బుల తో మండలి లో అడుగుపెడదామని చూస్తున్నారని దీనిని ఉపాధ్యాయులు అడ్డుకోవాలని ఆయన కోరారు. మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లాలోని 44 నియోజకవర్గాల లో దాదాపు 29 వేల ఓటర్ నమోదు అయ్యాయని ఆయన తెలిపారు. కొంతమంది ప్రైవేటు ఉపాధ్యాయులు ఓల్డ్ మేనేజ్మెంట్ ద్వారా డబ్బులు వెదజల్లి ఓ పది పదిహేను వేల ఓట్లను కొనాలని చూస్తున్నారని, దీనిని విజ్ఞులైన ఉపాధ్యాయులు గుర్తించాలని ఆయన కోరారు. ఈనెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో తమ మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్టియు జిల్లా అధ్యక్షులు పట్నం భూపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, నాయకులు యాదగిరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి రామరాజుకు భద్రాచల దేవస్థాన ఆహ్వానం

**-గోటి తలంబ్రాల దీక్షలో తెలంగాణ నుండి రామకోటి సంస్థకు చోటు**

**-26 సంవత్సరాల కృషి, పట్టుదలను గుర్తించి కల్పించిన అవకాశం**

రాయపోల్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి





భద్రాచల సీతారాముల కళ్యానానికి గోటితో ఒలిచిన తలంబ్రాలు మాత్రమే వాడుతారు. ఈ గోటి తలంబ్రాల దీక్షలో పాల్గొనేందుకు కొన్ని ధార్మిక సేవా సంస్థలకు చోటు కల్పించారు. అందులో తెలంగాణ రాష్ట్రం నుండి సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థకు ముచ్చటగా మూడోసారి అవకాశం కల్పించింది భద్రాచల దేవస్థానం.ఈ సందర్బంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ గత 26 సంవత్సరాలనుండి మేము చేస్తున్న నిర్వీరామ కృషి, పట్టుదల గుర్తించి ఈ అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. గత 2సంవత్సరాల నుండి గోటి తలంబ్రాల్లో పాల్గొనే అవకాశం రావడం ఒక సారి 20కిలోలు, ఇంకోసారి 150కిలోల గోటి తలంబ్రాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే రామనామ స్మరణ చేయించి ఒలిపించి భక్తితో కళ్యానానికి అందించామని తెలిపారు. గత సంవత్సరం కన్న ఈ సారి ఎక్కువ గోటి తలంబ్రాలు అందజేస్తామని భద్రాచల దేవస్థానం తెలపడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే భద్రాచలం వెళ్ళనున్నట్లు సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు తెలిపారు.

## ఘనంగా చెన్నకేశవ స్వామి శకటోత్సవం

**-ఆకట్టుకున్న ఎడ్లబండ్ల అలంకరణ ప్రదర్శన**





జడ్చర్ల : ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి)

జడ్చర్ల మండలం గంగాపురం లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శకటోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఎడ్లబండ్లను ప్రత్యేకంగా అలంకరించారు. ఎడ్లబండ్లతో పా టు ట్రాక్టర్లను ఆలయ ప్రధాన ద్వారం ముం దున్న మెట్లపైకి ఎక్కించి, పూజలు చేశారు. కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాతో పాటు కర్ణాట క, మహారాష్ట్రల నుంచి భక్తులు అధిక సంఖ్య లో తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకు న్నారు. అంతకుముందు దేవాలయ ఆవరణలోని కోనేరులో స్నానాలు ఆరచించారు. ఈ సందర్భంగా స్వామి వారికి తలనీలాలు సమ ర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సకటోత్సవం సందర్భంగా జడ్చర్ల పట్టణ సిఐ ఆదిరెడ్డి రూరల్ సీఐ నాగార్జున గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించారు

## ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడిగా శ్రీనివాస్ రావు

జగదేవపూర్: ఫిబ్రవరి05(ప్రజాజ్యోతి)



జగదేవపూర్ మండలం ఆర్యవైశ్య సంఘం కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ అధ్యక్షుడు మడిపడగ చంద్రశేఖర్. కుకుటపు కొండల్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రదాన కార్యదర్శి సముద్రాల హరినాథ్, ఎన్నికల అధికారి గా సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ వాసవి సేవా దల్ అధ్యక్షులు రావికంటి చంద్ర శేఖర్. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్య వర్గ సభ్యులు బుద్ధ చిన్న సత్యం ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు బుద్ధ వెంకటయ్య, ఎన్నికల పరిశీలకులు గా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్యవైశ్య మండల మహా సభ అధ్యక్షులుగా గుబ్బ శ్రీనివాస్ రావు, ప్రదాన కార్యదర్శిగా పోతుగంటి శ్రీనివాస్, (సాయిరాం), గౌరవ అధ్యక్షులు గా, అమర రాము. కోశాధికారిగా అయిత బాల్ రాజు, పట్టణ సంఘం అధ్యక్షులుగా చిగుళ్ల పల్లి వేంకటేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ గా వల్లాల వెంకటేష్, ప్రదాన కార్యదర్శిగా పెద్ది శ్రీనివాస్, కోశాధికారిగా అమర శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రైతులు పంటల నమోదును చేసుకోవాలి

**- ఏఈఓ కిరణ్**



**జగదేవపూర్: ఫిబ్రవరి05(ప్రజాజ్యోతి)**

యాసంగి పంట కాలంకు సంబంధించిన పంటల నమోదును రైతులు చేసుకోవాలని తిమ్మాపూర్ క్లస్టర్ ఏఈఓ కిరణ్ అన్నారు. బుధవారం తిమ్మాపూర్ గ్రామంలో పంటల నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగిలో రైతులు సాగు చేసే పంటలను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకం సర్వేనెంబర్ వారీగా పంట నమోదు చేయించుకోగలరని కోరారు. భవిష్యత్తులో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్మడానికి, పంటల బీమాకి ఈ పంట నమోదును అనుసంధానం చేయడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి రైతు లందరూ యాసంగి పంటలు (కూరగాయలు, వరి, మొక్కజొన్న, కందులు, మొదలగు) పంటలు వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రాయవరం, తిమ్మాపూర్, అనంతసాగర్, బస్వాపూర్, ఎల్లాయిగూడ, పిటివెంకటాపూర్ గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రెడ్డి సమాజంపై అసభ్యకరంగా మాట్లాడిన తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు

**-క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి**



**రాయపోల్ జనవరి 5 ప్రజా జ్యోతి.**

రెడ్డి సమాజంపై అసభ్యకరంగా మాట్లాడుతూ విషం చిమ్ముతున్న తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న దమ్ముంటే తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి తిరిగి గెలవాలని డిమాండ్ చేశారు. ఉన్నత వర్గాల మద్దతు, ఓట్లు వేయనిదే గెలిచావా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. రెడ్డి సమాజంపై విషం చిమ్మతున్న చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న గత చరిత్రను గుర్తుకు తెచ్చుకోవాలని, టీ కోసం డబ్బులు అడిగిన ఆయన వేల కోట్లు ఎలా సంపాదించారో చెప్పాలని నిలదీశారు. ముఖ్యంగా స్వాతంత్ర్య ఉద్యమం, రజాకార్లకు వ్యతిరేకంగా, భూదాన ఉద్యమంలో ఎంతోమంది రెడ్లు త్యాగాలు చేసి తమ వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచి దేవుళ్ళుగా చరిత్రలో నిలిచినట్లు స్పష్టం చేశారు. పదవి, డబ్బు కాంక్షతో పిచ్చి పట్టిన వాడిలా ప్రవర్తిస్తున్న తీన్మార్ మల్లన్న పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాంచంద్రరెడ్డి,మండల అధ్యక్షుడు కిష్టా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నారెడ్డి ప్రభాకర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు సంపత్ రెడ్డి రెడ్డి సంగం నాయకులు నరసింహారెడ్డి, రాంరెడ్డి, నాగిరెడ్డి, నరసింహారెడ్డి, బుచ్చిరెడ్డి, ధూమ్ రెడ్డి, బిక్షపతి రెడ్డి, నరసింహారెడ్డి, అంజిరెడ్డి, ప్రతాపరెడ్డి, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు లక్ష్యాల సాధనకు జీవన నైపుణ్యాలు అవసరం

**రాయపోల్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి**



కరీంనగర్ (ఇరుకుల్ల ): విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాలను సాధించడానికి జీవన నైపుణ్యాల సాధనపై దృష్టి కేంద్రీకరించాలని మైనార్టీ వెల్ఫేర్ గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి కె సురేష్ కుమార్ పేర్కొన్నారు. వాయిస్ ఫర్ బాయ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మైనారిటీ గురుకుల పాఠశాల బాయ్స్-2 విద్యార్థులకు పది రోజు నిర్వహించిన లైఫ్ స్కిల్స్ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలంతోపాటు వస్తున్న మార్పులకు అనుగుణంగా నైపుణ్యాలు అలవర్చుకున్నప్పుడే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. భావి భారత భవిష్యత్తు ఐనా విద్యార్థులకు వాయిస్ ఫర్ బాయ్స్ సంస్థ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రపంచీకరణ మూలంగా మానవ సంబంధాలు మసకబారుతున్నాయని ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ వల్ల మానవ సంబంధాలు బలపడడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. సమాజంలో సామాన్య పౌరుల హక్కుల కోసం నిలబడాల్సిన బాధ్యత యువతపై ఉందని, బాధ్యతలు సైతం విస్మరించకుండా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళా, పురుషులు అన్న లింగబేధం లేకుండా అన్ని రంగాలలో సమానత్వం సాధిస్తున్న ఈ తరుణంలో మన ఆలోచనలో మార్పు రావాలని పేర్కొన్నారు. అంగన్వాడీ నుండి అంతరిక్షం దాక మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని వారికి అవకాశాలలో ఎవరోధం లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా గత పది రోజులుగా జీవన నైపుణ్యాలపై శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమం లో అకాడమిక్ కో ఆర్డినేటర్ మీరాజ్, స్కూల్ కో ఆర్డినేటర్ మహేందర్, సంస్థ సభ్యులు సల్మాన్, బోధన బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి గ్రామంలో స్వయం పరిపాలన దినోత్సవం

**రాయపోల్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి**



స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా పాత్ర వహించి మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగిందని వడ్డేపల్లి జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం స్వపరి పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్ర వహించి పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాటలు బోధించడం జరిగిందన్నారు. డిఈవో అజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు సాత్విక,ఎంఈవో అరుణ్ మిగతా విద్యార్థులు సబ్జెక్టుల వారీగా వారి వారి పాత్ర నిర్వహించారు. దీనివల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని తెలిపారు. విద్యార్థులు అందరూ వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ముఖ్యంగా పదవ తరగతి చదివే విద్యార్థులకు వారి పై చదువులకు తొలిమెట్టుగా భావించి కష్టపడి చదివి పాఠశాలకు మరియు వారి తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చే విధంగా అందరు ఉత్తీర్ణులు కావాలని పాఠశాల పేరు చిరస్థాయిగా నిలపాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రజిని, సుధాకర్, వరప్రసాద్, మోహన్, అనిల్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, కరుణాకర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## -చందాపూర్ నుండి జప్తిలింగరెడ్డిపల్లి వరకు స్వంత నిధులతో కటుకల్వ పూడిక తీత పనులు





**- జప్తిలింగారెడ్డిపల్లి చెరువులోకి నీటి విడుదల చేసిన**

**-చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**తొగుట ఫిబ్రవరి05( ప్రజా జ్యోతి):**

రైతు సంక్షేమమే ధ్యేయం కూడ వెల్లి వాగు చందాపూర్ నుండి జప్తి లింగారెడ్డి పల్లి గ్రామ తుంగ చెరువులోకి వెళ్లే కట్టు కాలువ గత మూడు సంవత్సరాల నుండి సరైన నిర్వహణ లేక గండ్లు పడి కాలువలో పిచ్చి మొక్కలు లేచి నీరు రాకుండా పోయింది ఇట్టి విషయాన్ని గ్రామ ప్రజలు గ్రామ కాంగ్రెస్ నాయకులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి జెసిబి ని పంపించి గండ్లు పూడ్చి కాలువలోని మట్టి పిచ్చి మొక్కలు గత మూడు రోజుల నుంచి తొలగింపజేసి బుధవారం కూడవెల్లి వాగు నుండి కట్టుకలువలోకి నీరు విడుదల చేయడం జరిగింది, ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని తదనుగుణంగా మల్లన్న సాగర్ నుండి కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల చేయించడం జరిగిందని అదేవిధంగా జప్తి లింగారెడ్డిపల్లి గ్రామ చెరువులోకి కూడ వెల్లి వాగు నుండి నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి మాజీ సర్పంచ్ చిలువేరు రామ్ రెడ్డి.జిల్లా నాయకులు నిరంజన్ రెడ్డి.చందా సత్తయ్య. చందనేని యాదయ్య.భూపాల్ రెడ్డి.ఇందిరమ్మ కమిటీ సభ్యులు చంద్రయ్య.కనకయ్య. తిరుమల్.కొండల్ రెడ్డి. రాజిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జగనాథరెడ్డి.మల్లయ్య. తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**- ఎస్ఐ రవికాంతారావు**

**తొగుట ఫిబ్రవరి05 (ప్రజా జ్యోతి ):**

సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ రవికాంతారావు అన్నారు. బుధవారం మండలంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తొగుట ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. టెక్నాలజీ బాగా పెరిగింది టెక్నాలజీ మంచి గురించి అందిపుచ్చుకోవాలి మనిషి మనుగడా టెక్నాలజీతో ముడిపడి ఉందని, మరియు అదే సమయంలో సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు పంపించే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని, మరియు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి డబ్బులు పోగొట్టుకుంటున్నారని జాబ్స్ ఉన్నాయి ఆఫర్లు ఉన్నాయి గిఫ్ట్ వస్తాయని ఎన్నో రకాలుగా మోసం చేస్తున్నారని వాటిని అన్నిటినీ దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. మేము మిలిటరీ ఆఫీసర్లను తక్కువ రేటుకు కార్లు బైకులు అమ్ముతామని జాబ్స్ ఇప్పిస్తామని రకరకాలుగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని తెలిపారు. అన్నిటిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏమరపాటుగా ఉంటే సైబర్ నేరగాళ్ల వలలో చిక్కినట్లే గుర్తు తెలియని వ్యక్తులు పంపించే బ్లూ కలర్ లింక్స్ మరియు గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే రెస్పాండ్ కావద్దని మన యొక్క బ్యాంకు డీటెయిల్స్ ఓటీపీ నెంబర్లు ఎవ్వరికీ చెప్పవద్దని సూచించారు. సైబర్ నేరస్తుల వలలో చాలామంది ఉద్యోగస్తులు యువకులు, విద్యార్థినిలు మహిళలు మోసపోతున్నారని తెలిపారు దురాశ దుఃఖానికి చేటు డబ్బులు ఊరికే రావు అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకొని మోసపోవద్దని సూచించారు, సైబర్ నేరాల నివారణ గురించి తెలంగాణ




పోలీసులు సైబర్ సెల్ కోఆర్డినేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, మీకు తెలిసిన వారెవరైనా, మీ బంధువులు మీ స్నేహితులు సైబర్ నేరాల బారిన పడితే 24 గంటల లోపు 1930 కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సూచించారు. క్రెడిట్ కార్డ్ డెబిట్ కార్డు మోసాలు కూడా జరుగుతున్నా క్రెడిట్ కార్డ్ అమౌంట్ పెంచుతామని డెబిట్ కార్డు లాక్ అయిందని రకరకాల మోసాలతో ప్రజలను సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారు వీటిపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు సిద్దిపేట జిల్లాలో సైబర్ నేరాల నివారణ గురించి షీటీమ్ సిబ్బంది, పోలీస్ కళాబృందం కనువిప్పు అనే కార్యక్రమాల ద్వారా పోలీస్ అధికారులు సిబ్బంది ప్రతిరోజూ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. మీ గ్రామాలలో ఉన్న ప్రజలకు, బంధువులకు స్నేహితులు ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే జాతీయ సైబర్ హెల్ప్ లైన్ 1930 గురించి తెలిపి అవగాహన కల్పించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.

# సిద్దేశ్వర ఆలయఅభివృద్ధికి సహకరించండి

**-ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించిన వ్యక్తికి దేవదాయ శాఖలో అవకాశం ఇవ్వదు**

**-కొత్త కాపు సురేందర్ రెడ్డి**

**జహీరాబాద్, ఫిబ్రవరి 05( ప్రజా జ్యోతి న్యూస్ )**




సంగారెడ్డి జిల్లా పురపాలక సంఘ పరిధిలో గల సిద్దేశ్వర ఆలయంలో బుధవారం నాడు విలేకరి సమావేశంలో కొత్త కాపు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవాదాయ ధర్మదాయ శాఖ తెలంగాణ రాష్ట్రములో జహీరాబాద్ పట్టణంలో శ్రీ సిద్దేశ్వరా స్వామి దేవస్థానం దేవస్థానం ఆస్తులు భూమి ఎక్కువగా ఉన్నందున దానిపై కన్ను వేసి, ఒక వ్యాపార వేత్త వి. ప్రభాకర్ గౌడ్ దేవాలయ ఆస్తులు కబ్జా చేసుకోవాలని అయన ప్రయత్నం చేస్తున్నాడు అని వారు పేర్కొన్నారు. ఆస్తుల గురించి ప్రభాకర్ గౌడ్. నేను ఫౌండర్ ఫ్యామిలీ చేర్మెన్ ఉన్నాను అని, పేక్ దకొమెంట్ సృష్టించి దొంగ ఆర్డర్ లు సంపాదిచ్చుకున్నాడు. ఆ ఆర్డర్ తీసుకొని కమీషనర్ ఆఫీసు చుట్టు తిరుగు తున్నాడు. ఈ దేవాయలయానికి రెండు సార్లు దేవాదాయశాఖ వారు 1985 సంవత్సరంలో స్వాధీనం చేసుకొని చెనాయ స్వామికి చెర్మన్ గా నియ మించారు. రెండోసారి కూడా ఆలయ చైర్మన్ గా 1998 సంవత్సరంలో బోయని నర్సింహులు నియమించారు. ప్రభాకర్ గౌడ్ కుటుంబీకులు ఎలా ఫౌండర్ గా అవుతారని విచారం వ్యక్తం చేశారు. కావున దేవస్థానం యొక్క ఆస్తులను కాపాడాలని అయన పైన చర్యలు తీసుకోవాలని ఇక్కడ ఉన్న భక్తులు జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు విజ్ఞప్తి చేశారు. కమిషనర్ కర్యాలయం నుండి దేవదాయ శాఖ హైదరాబాద్ వారు ప్రొసీడింగ్ కాపీ కూడా మాకు అందించడం జరిగిందని వారు తెలిపారు. ప్రొసీడింగ్ నంబర్ f4 / 619/2025 తేదీ20-01-2025 సబ్ ఎండోమెంట్స్ డిపార్ట్మెంట్ మెదక్ జిల్లా శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయం జహీరాబాద్ టౌన్ అండ్ సంగారెడ్డి జిల్లా రాజ్యాంగ వార సత్వం కానీ ట్రస్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్ ఈ ఎఫ్ :ఆర్ ఈ. నంబర్. ఈ /1134/2024. తేది 03-01-2025 అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్స్ డిపార్ట్మెంట్ మెదక్ నుండి తెలంగాణ ధార్మిక హిందూ మతపరమైన సంస్థల ఎండోమెంట్ చట్టం 30/1987( చట్టం 30/87 యొక్క యు /ఎస్ 15 ప్రకారం అతనికి కల్పించబడిన అధికారులను వినియోగించుకుంటూ కమిషనర్ ఎండోమెంట్స్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ ఇందుమూలంగా ఈ క్రింది వ్యక్తులతో ట్రస్టులుగా ఉన్న ఆలయాన్ని ధర్మకర్తల మండలి ఏర్పాటు చేసింది ఇక్కడ నియమించబడిన ధర్మకర్తల పదవీ ప్రమాణం గొప్యత ప్రమాణం చేసిన తేదీ నుండి ఒక్క సంవత్సరం( 01) వరకు పదవిలో ఉంటారు వేరువేరు తేదీలలో నిర్వహించ బడినప్పుడు ఒక్క సంవత్సరం కాలం ఆ కేజీల ముందు నుండి లెక్కించబడుతుంది. ట్రస్ట్ బోర్డ్ సభ్యుని పేరు ఎం రమేష్ బాబు ఎస్ /ఓ గణపతి రావు. కొత్త కాపు సురేందర్ రెడ్డి ఎస్ /ఓ సుభాష్ రెడ్డి. బరూర్ లక్ష్మి వైఫ్ ఆఫ్ / బి ప్రవీణ్ కుమార్. బోల్లర్ శ్రీనివాస్ ఎస్/ ఓ బి చంద్రశేఖర్. వస్కరి ప్రభాకర్ గౌడ్ ఎస్ /ఓ విట్టల్ గౌడ్. ఆలయానికి చెందిన ఎం సంగమేశ్వర స్వామి అర్చక ట్రస్ట్ బోర్డ్ ఎక్స్ ఆఫీషియో మెంబర్గానియ మితులయ్యారు. ఈ విలేకరి సమావేశం లో కొత్త కాపు సురేందర్ రెడ్డి. బి శ్రీనివాస్. శ్రీనివాస్ చారి, మాజీ టెంపుల్ చైర్మన్ నర్సింలు, కాల్ రెడ్డి, పి రామన్న, పి రవీందర్ రెడ్డి, అశోక్ పాటిల్, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**-బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి**



**కొమురవెల్లి,ఫిబ్రవరి 05.(ప్రజాజ్యోతి)**

కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామానికి చెందిన వరిగంటి సత్తెమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని గుర్తించి మృతురాలి కుటుంబానికి బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయని అందజేసిన.అనంతరం బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబానికి నా వంతుగా ఆర్థిక సహాయం అందించాను.సహాయం అందించడంలో ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మకిలి కనకయ్య సోషల్ మీడియా బుడిగె రమేష్ గౌడ్ మకిల్ నవీన్ బుడిగే రమేష్ పచ్చిమట్ల స్వామి ఆలకుంట బాలమల్లు మకిలి ఈశ్వర్ సాయి పవన్ మహేష్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

-హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



**కోహెడ, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి):**

కోహెడ మండలం సింగరాయ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ కీలక ప్రకటన చేశారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన సతీష్ కుమార్, "నాయకులు నిత్యం ప్రజల్లో ఉండాలి. ప్రజా సమస్యలను తెలుసుకుని, వారికి అండగా నిలవాలి. అలాగే పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి" అని సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు. సమన్వయంతో పనిచేసి పార్టీ విజయాన్ని సుసాధ్యం చేయాలని హితవు పలికారు. "ఈ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో వింజపెల్లి గ్రామానికి చెందిన గగ్రిపెల్లి వీరయ్య ఇతరులతో కలిసి మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, పాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ని అరెస్టు చేయడం సరైన విధానం కాదు

**-మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వినోద్ నాయక్**

కొల్చారం (ప్రజాజ్యోతి ):



నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నియోజకవర్గ ప్రజల బాగోగుల కొరకు నిరంతరం కృషి చేసే సునీత లక్ష్మారెడ్డి ని పోలీసులు అదుపులోకి తీసుకోవడం సరైన విధానం కాదని కొల్చారం మండలం మాజీ ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వినోద్ నాయక్ అన్నారు. గుమ్మడిదల మండలం నల్లవల్లి, ప్యారానగర్ గ్రామాల పరిధిలో వ్యర్థ పదార్థాలతో డంపింగ్ యార్డ్ ఏర్పడితే ఆ ప్రాంతం కలుషితమవుతుందని స్థానిక ప్రజలు, రైతుల నిరసన తెలిపారు వారికి మద్దతు తెలిపేందుకు వెళ్లిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డిని, పార్టీ నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేయడాన్ని మాజీ ఉపసర్పంచ్ల పోరం అధ్యక్షుడు వినోద్ నాయక్ తప్పుబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నివాస గృహాలకు సమీపంలోడంపింగ్ ఏర్పాటు చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని కొన్నిసార్లు చుట్టుపక్కల పర్యావరణ కాలుష్యం ఏర్పడవచ్చు. మట్టి మరియు తాగునీటిలోకి చొరబడే విషపదార్థాలు లేదా ప్రమాదకర పదార్థాలు స్థానిక నివాసితుల ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తాయని అన్నారు.

## టమాట.. ధమాల్

-ధర గిట్టుబాటు కాకపోవడంతో పొలం లోనే వదిలేసిన టమాట పంట

-సీజన్ ప్రారంభంలో కిలో రూ.20, ప్రస్తుతం కిలో రూ.5 మాత్రమే

-పడిపోయిన ధర పెట్టుబడి డబ్బులు తిరిగిరాక ఇబ్బందులు



జహీరాబాద్, ఫిబ్రవరి 05 ( ప్రజా జ్యోతి న్యూస్ )



ఝరాసంగం కాసులు కురిపి స్తుందని టమాట సాగుచేస్తే అప్పుల పాలు చేస్తున్నది. ఎంతో ఆశతో పండిం చిన పంట చేతికొచ్చే సమయానికి మార్కెట్లో ధర పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సీజన్ ప్రారంభంలో కిలో టమాటా రూ.20 ధర పలికింది. ప్రస్తుతం కిలో రూ.5కు పడి పోయింది. కూలీలు, రవాణా ఖర్చులు కూడా చేతికి రావడంలేదు. దీంతోరైతులు పంటను తీయకుండానే పొలంలోనే వదిలేస్తున్నారు. మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు మండలంలోని బొప్పన్పల్లి, కక్కర్ వాడ, మాచునూర్, కృష్ణాపూర్, కుప్పానగర్ తదితర గ్రామా ల్లో రైతులు టమాటా పంటను అధికంగా సాగు చేశారు. కొద్దిరోజులు టమాటకు మార్కెట్లో 25 కిలోల బాక్స్ ధర రూ.800 నుంచి రూ వెయ్యి వరకు పలికింది. ప్రస్తుతం రూ.150 కూడా రావడం లేదు. వారం రోజుల నుంచి పగటిపూట ఎండ తీవ్రత పెరగడంతో పొలంలోనే పంట దెబ్బతింటున్నది. దీంతో రైతులు కోతకు ముందుకురావడం లేదు.కూలీ డబ్బులు తిరిగిరావడం లేదు సీజన్ ప్రారంభంలో కొద్దిరో జులు టమాటకు మంచి ధర పలికింది. లాభాలు వస్తాయనే ఆశతో రెండెక రాల్లో సాగు చేశాను. పంట చేతికివచ్చి మార్కెట్కు తరలించే సమయానికి కూలీ డబ్బులు కూడా గిట్టు బాటు కావడంలేదు.

## తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మాజీ సర్పంచ్

**-మల్లి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి**

జహీరాబాద్ ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి న్యూస్ )



సంగారెడ్డి జిల్లా బుధవారం నాడు పత్రిక ప్రకటనలో జట్గొండ మారుతి కురుమమల్లి మాజీ సర్పంచ్ న్యాల్కల్ మండలం సంగారెడ్డి జిల్లా తండ్రి జగన్నాథ్ తల్లి కళావతి పుట్టిన తేదీ 16/05/1992జన్మించినారుమల్లి మాజీ సర్పంచ్ న్యాల్కల్ మండలం సంగారెడ్డి జిల్లామల్లి గ్రామంలోని పాఠశాలలో నాలుగో తరగతి వరకు చదువుకున్నారు. 2003 సంగారెడ్డి బీసీ బి హాస్టల్లో చేరి ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి నుండి పదవ తరగతి వరకు చదువు కున్నారు.2009 వరకు హాస్టల్లోనే ఉంటూ విద్యార్థి సమస్యల పట్ల సంగారెడ్డిలో బీరయ్యయాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. 2011 నుండి 2012 లో బీరంగూడ సెంటన్ ఆంథోని ఐటిఐ లో చేరి ఐటిఐ ఎలక్ట్రిషన్ చేశారు. పటాన్చెరులో నవీన్ రాజ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్వి చేరి తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. 2013 లో మల్లి గ్రామంలో టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బీరయ్య యాదవ్ టిఆర్ఎస్ జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ గొని శివకుమార్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసినారు. 2014 లో బీసీలంతా ఏకం కావాలని మెదక్ జిల్లా పాదయాత్ర నిర్వహించినారు తెలంగాణ బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు పెరుమాండ్ల కిషోర్ఆధ్వర్యంలో పాద యాత్ర చేస్తున్న సమయంలో తెలంగాణ బీసీ సంక్షేమ సమితి విద్యార్థి విభాగం మెదక్ జిల్లా అధ్యక్షుడిగా జట్గొండ మారుతి కురుమ ఎన్నికయ్యారు. 2015 లో బీసీలకు కల్యాణ లక్ష్మి వర్తింప చేయాలని డిమాండ్ చేశారు..2017 లో టిఆర్ఎస్వి న్యాల్కల్ మండలఅధ్యక్షులు గా జట్గొండ మారుతి కురుమ ఎన్ని కయ్యారు. పాఠశాల సమస్యలు కళాశాల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్క రించారు. 2018 లో సమస్యలపై కృషి చేస్తున్నందుకు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా అవార్డు అందు కున్నారు యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూన వేణు గ్రంథాల సంస్థ చైర్మన్ నరహర రెడ్డి చేతుల మీదుగా 2019 లో మల్లి గ్రామం ఏకగ్రీవ సర్పంచు గా జట్గొండ మారుతి కురుమ ఎన్ని కయ్యారు. 2020 లో న్యాల్కల్ మండల సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్య దర్శిగా జట్గొండ మారుతి కురుమ ఎన్నికయ్యారు. గ్రామాన్ని అభివృద్ధి చేసి న్యాల్కల్ మండలం మంచి పేరును సాధించారు. నానమ్మ జట్గొండ మహాదేవి వర్ధంతి సందర్భంగా అనేక సేవాలు నిర్వ హిస్తున్నారు. చర్చ్ నిర్మాణానికి కృషి చేసిండుశ్రీ నవనాథ సిద్దేశ్వర ఆలయ అభివృద్ధికి మల్లి మల్లన్న ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.కామారెడ్డి బీసీ డెకరేషన్ బీసీలకు స్థానిక సంస్థలో 42 శాతం కల్పించాలని పోరాటం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సామాన్య మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొంది యువ నాయకునిగా పేరు సంపాదించుకున్న యువనేత గా క్రేజీ సంపాదించుకున్న జట్గొండ మారుతీ కురుమ ప్రస్తుతం మల్లన్న ఆలయ కమిటీ అధ్యక్షులుగా జట్గొండ మారుతి కురుమ కొనసాగుతున్నారు.

## ముదిరాజులను బీసీ డి'నుండి బీసీ ఏ'లోకి మార్చాలి







**-కులగణనతో సామాజిక,ఆర్థిక,రాజకీయ లబ్ధి**

**-రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలకు అవకాశాలు**

**-సంకల్ప భేరి సభలో నీలం మధు ముదిరాజ్**

నర్సాపూర్(ప్రజాజ్యోతి)

బిసి కులగణనతో బీసీలకు సామాజికంగా,రాజకీయంగా న్యాయం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.బుధవారం నర్సాపూర్ పట్టణ పరిధిలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్లో ముదిరాజ్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన"సంకల్ప భేరి"సభకు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.ఆయన సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కుల గణనతో సామాజిక,ఆర్థిక,రాజకీయ లబ్ధి చేకూరుతుందన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలకు ముఖ్యంగా ముదిరాజులకు పెద్ద ఎత్తున అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు.ముదిరాజులను బిసి డి'నుండి బిసి ఏ'లోకి మార్చే దిశగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని,అందుకు పరిష్కార మార్గానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.బీసీ కులగణన ఏర్పాటు చేసిన రాహుల్ గాంధీకి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి,రాష్ట్ర నాయకత్వానికి,ముఖ్యమంత్రికి,మంత్రివర్గానికి తెలంగాణ బీసీ సమాజమంతా రుణపడి ఉంటుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ముదిరాజ్ సంక్షేమ సమితి సభ్యులు నారాయణ,నర్సింలు,సురేష్,రమేష్,సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గారెల శ్రీనివాస్,కృష్ణ,సందీప్,ఆంజనేయులు,సుజాత సత్యం,మణిదీప్,రాజేందర్,కిష్టయ్య,అశోక్,ఆయా గ్రామాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు,సభ్యులు,యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక,రైతాంగ,ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్,టీయుసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి హన్మండ్లు ఐఎఫ్టియు అధ్యక్షుడు భూమయ్య ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు శివ లు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ సంపన్న వర్గాలకు దేశ సంపద దోచి పెట్టే విధంగా ఉందని ఆరోపించారు. దేశంలో సంపద సృష్టించే కార్మికులు కర్షకులు పేదలు ప్రజల పైన భారాల మోపే పద్ధతిలో ఈ బడ్జెట్ ఉండడం సిగ్గుచేటన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేకపోవడం బాధాకరమన్నారు. ఈ బడ్జెట్ దేశంలో పేదరికం నిరుద్యోగం సామాన్యులపై ధరల భారం పెరిగే విధంగా ఉందని ఈ బడ్జెట్ ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్మిక ,వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ అంబానీ ఆదాని బడా కార్పొరేట్ శక్తులకు గులాంగిరి చేస్తుందని ఆరోపించారు. ఈ విధానాలను ఉపసంహరించుకునేందుకు ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రాబోయే కాలంలో



కార్పొరేట్ పెట్టుబడిదారులకు ఊడిగం చేసే బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడడానికి సిద్ధంకావాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్ బాబు,రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి వెంకటేష్ అధ్యక్షులు గంగాధరప్ప ఏ ఐ టి యు సి దేవేంద్ర,చక్రపాణి, ,జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న,జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్, జిల్లా నాయకులు కిషన్, మురళి, రవి, విటల్,ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేష్,సి ఐ టి యు జిల్లా నాయకులు కటారి రాములు, రఫీక్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు ,చక్రి, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్సీఎస్ఎఫ్,సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరవడానికి ప్రభుత్వం సానుకూలం





-వ్యవసాయ సంక్షేమ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం జిల్లాలో గల చక్కెర ఫ్యాక్టరీలను తెరవడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలంగాణ వ్యవసాయ సంక్షేమ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ గారు అన్నారు. ఎన్సిఎస్ఎఫ్ సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీ తెరిపించాలని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నడపాలని డిమాండ్ తో చెరుకు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన రైతు సదస్సు లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ రైతు సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన గడుగు గంగాధర్ మాట్లాడుతూ పంట మార్పిడిలో భాగంగా చెరుకు పంట వేయడానికి ఇక్కడ రైతులందరూ మంచి అనుభవం ఉందని,గత పాలకులు తప్పుడు విధానాలు,అవినీతి అధికారుల అలసత్వం మూలంగా చక్కెర ఫ్యాక్టరీ మూలన పడిందని వారన్నారు. గత రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం కూడా ఫ్యాక్టరీ పునా ప్రారంభానికి 6 కోట్ల రూపాయలు రైతులు అడగగానే ఫ్యాక్టరీ కార్మికుల జీతాబాత్యాల కోసం అందించారని వారు గుర్తు చేశారు. చెరుకు పెట్టేందుకు రైతులు ముందుకు రావాలని వారు కోరారు. రైతు కమిషన్ ఆధ్వర్యంలో మేము ముఖ్యమంత్రి తో కలిసి మాట్లాడుతానని అందుకు రైతు ప్రతినిధులు మీరు రావాలని వారు కోరారు. చెరుకు ఉత్పత్తి దారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య మాట్లాడుతూ ఈ జిల్లా అభివృద్ధికి రైతాంగం పోరాటాల వాళ్ళ సాధించుకున్నామని,,,నిజం సాగర్ ఆయకట్టు స్థిరకరణ,గుత్ప అలి సాగర్ ఎత్తిపోతల పథకం రైతు పోరాటాల వలెనే జరిగిందని వారు అన్నారు. నాలుగు శాసన సభ్యుల నియోజకవర్గ పరిధిలో ఎన్సీఎస్ఎఫ్,చక్కెర ఫ్యాక్టరీ ఉందని ఇందులో 23 వేల మంది రైతులు సభ్యులుగా ఉన్నారని, 92 ఎకరాల భూమి ఉందని,వీటిని కాపాడుకునేందుకు రైతు పోరాటం జరిగిందని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముందుగా ఈ ఫ్యాక్టరీని తెరిపిస్తామని ప్రభుత్వం ప్రకటించి దానికి తగిన నిధులు కేటాయించి చర్యలు చేపట్టాలని పాపయ్య కోరారు. ఈ సదస్సును సిర్ప లింగం రైతు పాటలతో ఉతేజపరిచారు. ఈ కార్యక్రమం లో సీనియర్ చేరుకు రైతు నాయకులు బి లక్ష్మణ్ రెడ్డి,సంతోష్,లక్ష్మారెడ్డి, పృథ్వీరాజ్ , నాగయ్య,వేల్పూర్ భూమయ్య,వినయ్ కుమార్,సిర్ప నాగయ్య,భూమారెడ్డి,కొట్టె గంగాధర్,కోటయ్య,చిన్నయ్య,గోపాల్,తదితరులు పాల్గొన్నారు. రైతు సదస్సులో ఆమోదించిన తీర్మానాలు ప్రభుత్వం ఎన్సీఎస్ ఎఫ్ సారంగపూర్ ఫ్యాక్టరీని తెరిపిసస్తామని ప్రకటించాలని సదస్సు ఏకగ్రీవంగా తీర్మానించిందని, చెరుకు పెట్టేందుకు రైతులను ప్రోత్సహించేందుకు గాను విత్తనాన్ని ఉచితంగా సప్లై చేయాలని, చెరుకు రైతులకు డ్రిప్ ఇరిగేషన్ ఇవ్వాలని,ఎన్సీఎస్ఎఫ్?చెక్కర ఫ్యాక్టరీని బెల్లం కేంద్రంగా మార్చాలని, ఫ్యాక్టరీని తెరిపించెందుకు గాను ఎక్కడికి అక్కడ గ్రామ అభివృద్ధి కమిటీలు తీర్మానాలు చేయాలని, చెరుకు రైతులకు టన్నుకు ,రూపాయల బోనస్ ఇవ్వాలన్నారు.

# అశాస్త్రీయమైన వర్గీకరణను వెనక్కి తీసుకోవాలి

-మాలమహానాడు డివిజన్ అధ్యక్షుడు దిలీప్ కుమార్



జహీరాబాద్, ఫిబ్రవరి 05( ప్రజా జ్యోతి న్యూస్ )

ఎస్సీ ఉపవర్గీకరణను వ్యతిరే కిస్తూ జహీరాబాద్ అంబేద్కర్ భవన్ లో మాలమహానాడు డివిజన్ అధ్యక్షుడు దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. రేవంత్ ప్రభుత్వం అశాస్త్రీయమైన వర్గీకరణను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో రేవంత్ ప్రభుత్వంకి వ్యతిరేకత తప్పదని జహీరాబాద్ మల మహానాడు డివిజన్ అధ్యక్షులు దీలిప్ కుమార్ అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ఆకాశ్ ఎస్సీ ఉపవర్గీకనపై మాల ప్రజప్రతినిధుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రాజోలిమల్లేష్ మాట్లాడుతూ ఉపవర్గీకన వెనక్కి తీసుకోకుంటే భవిషత్ ఉద్యమాలకు సిద్ధం అవుతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొగులయ్య గౌతం, ఎస్.ఎస్.డి రాష్ట్ర నాయకులు బలరాజ్, మచేందర్, శ్రీకాంత్, రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయోగ పరీక్ష కేంద్రాల తనిఖీ

-కెమెరా నిఘాలో పరీక్షలు



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్న ప్రయోగ పరీక్షల నిర్వహణను జిల్లా ఇంటర్ విద్య అధికారి,రవికుమార్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పరీక్షలు జరుగుతున్న కాకతీయ జూనియర్ కళాశాల,ఎస్ఆర్ జూనియర్ కళాశాల,వెక్టార్ జూనియర్ కళాశాల,సత్య ఒకేషనల్ జూనియర్ కళాశాల లను ఇంటర్ విద్య అధికారి తనిఖీ చేయగా జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు,ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలో 15 కేంద్రాలను తనిఖీ చేశారు. ఇంటర్ విద్య అధికారి రవికుమార్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో జియో ట్యాగింగ్ చేయాలని, కెమెరాలు పని చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో నిభందల మేరకు పని చేయాలని ఆదేశించారు. చదివిన ప్రతి విద్యార్థికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో కెమెరాల ద్వారా హైదరాబాద్ నుండి కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు. ఈ తనిఖీల్లో పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య,రజియుద్దీన్ పాల్గొన్నారు.

# వ్యభిచారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

– సిసిఎస్ ఏసిపి నాగేంద్ర చారి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:



నిజామాబాద్ ఫిబ్రవరి 5 : సమాజంలో జరుగుతున్న వ్యభిచారం ( ప్రాసిట్యూషన్) పై పోలీస్ శాఖ జరుపుతున్న దాడులలో అమాయకులు కొందరు అందులో చిక్కుకున్నట్లు గుర్తించామని దాని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ సిసిఎస్, టాస్క్ ఫోర్స్ ఇంచార్జీ ఏసిపీ నాగేంద్రచారీ ప్రజలకు సూచించారు. నిజామాబాద్ సిసిఎస్ ఏసిపీ కార్యాలయంలో ఆయన బుదవారం విలేఖరులతో మాట్లాడుతూ ఆర్థిక స్థితిగతులను ఆసరాగా చేసుకుని కొందరు కుటుంబ సభ్యులే వ్యభిచారం అనే రొంపిలో దింపుతుండగా, మరి కొందరు వారికి తెలిసిన ఇరుగుపొరుగు వారే వివాహితలను, యువతులను అందులోకి లాగుతున్నారని ఆన్నారు. అదే సమయంలో ప్రేమ పేరిట కొందరు వారు ప్రేమించిన వారి ద్వారా లేదా హ్యూమన్ ట్రాఫికింగ్ ( మానవ అక్రమ రవాణ) భారీన పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. మరికొందరిని వ్యభిచార రొంపిలోకి దిగడానికి బ్లాక్ మెయిల్ పద్ధతులు వాడే అవకాశం ఉందని వివాహితలు, యువతులు, విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలని ఏసిపీ కోరారు. వ్యక్తిగత జీవితం రోడ్డున పడిన రోజున ఎదైనా జరుగవచ్చుని, ఎవ్వరికి వారు తమ జీవిత గమనాన్ని నిర్దేశించుకోవాలని ఏసిపి నాగేంద్ర చారి అన్నారు. వ్యభిచారం నిర్వహిస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో వ్యభిచారం, మానవ అక్రమ రవాణ ల గురించి స్థానిక పోలీసులకు గాను, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లను రహస్యంగా ఉంచుతామని ఏసిపీ పేర్కొన్నారు.

## దేవాలయాల పరిరక్షణ సమితి ఆడియో రిలీజ్



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

హిందూ దేవాలయాల పరిరక్షణపై దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన ఆడియో సీడీని లింగేశ్వర ఆశ్రమం(మల్లారం) పీఠాధిపతి బాలయోగి కృష్ణ మహారాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవాలయాల పరిరక్షణ సమితి నాయకుడు పటేల్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఎంతో పవిత్రమైన అతి పురాతనమైన ఆలయాలను,ఆలయాలకు సంబంధించిన విలువైన భూములను కొందరు కబ్జా చేస్తున్నారని అన్నారు. మన ఆలయాలను ఆలయాలకు సంబంధించిన భూములను మనమే రక్షించుకుందాం,కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో దేవాలయాలు ధూపదీప నైవేద్యాలతో విలసిల్లాలని కోరారు. హిందూ ఆలయాలు, ఆలయాల భూముల పరిరక్షణ కోసం ఇక నుంచి పెద్ద ఎత్తున కాగడాలతో ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. పెద్ద ఎత్తున హిందూ యువకులు ఒక్కొక్కరు ఒక్కో శివాజీ లాగా కదలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హిందూ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనగా, కృష్ణ మహారాజ్ వారికి మార్గదర్శనం చేశారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తా

-ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:



ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య అన్నారు. నగరంలోని నిఖిల్ సాయి హోటల్ లో బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్క కొమురయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఉపాధ్యాయులకు అన్యాయం చేశాయని అన్నారు. సమయానికి వేతనం ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారని, మోడీ నాయకత్వంలో విద్యావ్యవస్థ దేశంలోనే చాలా మంచి మార్పు తీసుకొస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అలాంటి పరిస్థితి లేదని రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నీరుగారిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న మల్క కొమురయ్య మంచి మనిషి, విద్యావేత్త, వివాదరహితుడు 40 ఏళ్లుగా విద్యావ్యవస్థలో చాలా అనుభవం ఉన్న గొప్ప వ్యక్తి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టలేని పరిస్థితిలో ఉందన్నారు. ప్రజలంతా తిరగబడుతున్నారని, తెలంగాణలో బిజెపి ప్రత్యామ్నాయ పార్టీగా భవిష్యత్తులో కచ్చితంగా ప్రజలకు సేవలు అందిస్తుందని అన్నారు. కార్యకర్తలు కష్టపడి రెండు ఎమ్మెల్సీ స్థానాలను బిజెపికే వచ్చేలా కష్టపడాలని సూచించారు. అసెంబ్లీ సమావేశంలో కూడా బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని,వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా బిజెపికి పట్టం పడతారని అన్నారు. బిజెపి తెలంగాణలో అధికారం చేపట్టే విధంగా మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే బీఆర్ఎస్,కాంగ్రెస్ రెండు తెలంగాణలో విఫలం అయ్యాయని కచ్చితంగా భవిష్యత్తులో బిజెపి ప్రత్యామ్నాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి,రాష్ట్ర నాయకులు మల్లికార్జున్ రెడ్డి,మేడపాటి ప్రకాష్,టక్కర్ హనుమంత్ రెడ్డి లక్ష్మీనారాయణ,ప్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ వ్యాధిపై అవగాహన

రాజంపేట ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ట్యూబర్‌క్లోసిస్ (టీబీ) వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్త్ సూపర్వైజర్ మంజూర్ మాట్లాడుతూ, రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం, ఆకలి మందగించడం, రక్తంతో కూడిన తెమడ రావడం వంటి లక్షణాలు ఉన్నవారు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టీబీ వ్యాధి సంక్రమణను నివారించేందుకు వయోజనులకు కూడా %దీజ+% టీకాలను ఆరోగ్య శాఖ సూచనల మేరకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలకు టీబీ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, చికిత్సా విధానాలపై వివరించారు. అంతేకాక, టీబీ వ్యాధి పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించేందుకు చర్చలు నిర్వహించారు. అంతేకాక, హెల్త్ సూపర్వైజర్ మంజూర్ మాట్లాడుతూ, టీబీ వ్యాధి పూర్తిగా నయం చేయగలిగినదని, నిర్దిష్ట చికిత్సా పద్ధతులను పాటించడం ద్వారా రోగులు పూర్తిగా కోలుకోవచ్చని తెలిపారు. అయితే, చికిత్సను మధ్యలో ఆపకుండా, వైద్యుల సూచనలను కచ్చితంగా పాటించడం అవసరమని ఆయన సూచించారు.

# అంగన్వాడీ కేంద్రాల తనిఖీపై జిల్లా కలెక్టర్ ఆదేశాలు






-సీడీపీఓలు, సూపర్వైజర్లు నెలకు కనీసం 20 అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలి

రాజంపేట (కామారెడ్డి) ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అంగన్వాడీ కేంద్రాల పరిస్థితిని సమీక్షిస్తూ, సీడీపీఓలు, సూపర్వైజర్లు ప్రతి నెలా కనీసం 20 అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించాలని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ, కేంద్రాల్లో పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్ సరఫరా, పోషకాహారం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కొత్తగా నిర్మిస్తున్న అంగన్వాడీ భవనాలను త్వరగా పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన కలెక్టర్, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో కేంద్రాలను నిర్వహించరాదని స్పష్టం చేశారు. విద్యుత్ లేని అంగన్వాడీ కేంద్రాలకు తక్షణమే విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ ద్వారా అన్ని కేంద్రాలకు తాగునీటి కనెక్షన్ అందించేందుకు అధికారులను ఆదేశించారు. సూపర్వైజర్లు తమ పర్యటనలను సీడీపీఓలు పర్యవేక్షించాలని, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు, పోషకాహారం సరఫరా తదితర విషయాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ఏ. ప్రమీల, విద్యుత్ శాఖ ఎస్.ఈ. శ్రావణ్ కుమార్, పంచాయతీ రాజ్ శాఖ ఈఈ దుర్గాప్రసాద్, మిషన్ భగీరథ ఈఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.